ప్రభాతనవ
SINGIDI | తెలుగు దినపత్రిక
# సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com
సోమవారం 17 ఆగస్టు 2026 | సంపుటి: 1 సంచిక: 61 | పేజీలు 12 | వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## విద్యార్థుల గొంతును ఎవరూ అణచలేరు



### రాహుల్ గాంధీ

నీట్ పేపర్ లీక్ సహా వివిధ పరీక్షల అక్రమాలపై ఆందోళనలకు దిగిన విద్యార్థులపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

న్యూఢిల్లీ (సింగిడి)

2



## బంగ్లా ప్రధాని పర్యటనపై అనిశ్చితి!

2


# స్మార్ట్ కార్డ్.. ఓ క్రెడిట్ చిత్రమ్

SMART CARD

## తెరపైకి స్మార్ట్ కార్డుల అవసరం

పేదవాడి రేషన్ కార్డు... ఇప్పుడు రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది! రేషన్ బియ్యం అందించేందుకు స్మార్ట్ కార్డు తప్పనిసరా? అవసరమైతే... దానిపై పాలకుల ఫొటోలు ఎందుకు? కార్డుల రూపకల్పనకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తోంది? కేంద్రం ఎంత భరిస్తోంది? రాష్ట్రం ఎంత భరిస్తోంది? ప్రధాని ఫొటో ఎందుకు లేదంటూ బీజేపీ ప్రశ్నిస్తుంటే... సన్న బియ్యానికి కేంద్రం నిధులు ఇవ్వాలంటూ కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. దీంతో సంక్షేమం కంటే క్రెడిట్ రాజకీయాలే ముందు కొస్తున్నాయా? అన్న ప్రశ్నలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

హైదరాబాద్ బ్యూరో (సింగిడి)




- చర్చనీయాంశంగా మారిన కార్డుల వ్యయం
- పాలకుల ఫొటోలతో రాజకీయ వివాదం
- ప్రధాని ఫొటోకు బీజేపీ డిమాండ్
- సన్నబియ్యానికి కేంద్ర నిధుల డిమాండ్
- రేషన్‌లో కేంద్రం–రాష్ట్రం వాటాపై చర్చ

2

### స్మార్ట్ కార్డులు అవసరమా..

రేషన్ పంపిణీలో ఇప్పటికే ఆధార్, బయోమెట్రిక్, ఈ–పాస్ వంటి సాంకేతిక వ్యవస్థలు అమల్లో ఉన్నాయి. ఇప్పుడు QR కోడ్‌తో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం తీసుకొస్తోంది. లబ్ధిదారుల గుర్తింపు, వివరాల నిర్వహణ, పారదర్శక పంపిణీ కోసం ఈ విధానం ఉపయోగపడుతుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఇప్పటికే డిజిటల్ వ్యవస్థలు ఉన్నప్పుడు కొత్త కార్డుల అవసరం ఎంత? అన్న ప్రశ్న కూడా ముందుకొస్తోంది. స్మార్ట్ కార్డుల అవసరం ఉంటే... వాటి వల్ల కలిగే అదనపు ప్రయోజనం, ప్రభుత్వంపై పడే వ్యయాన్ని ప్రజలకు ప్రభుత్వం స్పష్టంగా వివరించాల్సిన అవసరం ఉంది.

### కార్డుల కోసం ఖర్చెంత

స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ, ముద్రణ, పంపిణీపై ఎంత ఖర్చవుతుందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సుమారు రూ.600 కోట్ల వ్యయం అవుతుందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ఇది ప్రభుత్వ అధికారిక కేటాయింపుగా కాకుండా రాజకీయ ఆరోపణగా చూడాలి. మొత్తం ప్రాజెక్టు వ్యయం, ఒక్కో కార్డు ఖర్చు, నిర్వహణ వ్యయాన్ని ప్రభుత్వం అధికారికంగా వెల్లడిస్తే ఈ వివాదానికి స్పష్టత వస్తుంది.

### పాలకుల ఫొటోలు ఎందుకు?

స్మార్ట్ కార్డులపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు ఉండటంపై బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కేంద్రం కూడా రేషన్ వ్యవస్థలో భాగస్వామి అయినప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో ఎందుకు ఉండకూడదని ఆ పార్టీ ప్రశ్నిస్తోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తన పాలనా బాధ్యత, వ్యయాన్ని ప్రస్తావిస్తోంది. దీంతో ప్రజలకు అందే కార్డుపై ఫొటో ఎవరిది అన్నదే ప్రధాన రాజకీయ అంశంగా మారింది.

### సన్నబియ్యంపై కాంగ్రెస్ డిమాండ్

రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని తన కీలక సంక్షేమ కార్యక్రమంగా ప్రచారం చేస్తోంది. పేదలకు నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్రం భారీగా ఖర్చు చేస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. కేంద్రం కూడా ఆహార భద్రతలో భాగస్వామి కాబట్టి... సన్నబియ్యం పంపిణీకి కేంద్రం నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది. దీంతో బియ్యంపై కూడా కేంద్రం–రాష్ట్రం మధ్య క్రెడిట్ రాజకీయాలు కనిపిస్తున్నాయన్న చర్చ సాగుతోంది.

### వాటాల లెక్కల్లో అసలు నిజం

రేషన్ బియ్యం విషయంలో కేంద్రం, రాష్ట్రం రెండింటికీ వాటా ఉంది. తెలంగాణ ప్రభుత్వ పత్రాల ప్రకారం సాధారణ లబ్ధిదారులకు అందించే ఆరు కిలోలలో ఐదు కిలోలు కేంద్రం, ఒక కిలో రాష్ట్రం భరిస్తున్నాయి. కేంద్ర పరిమితికి మించి అదనపు లబ్ధిదారులకు రాష్ట్రం సొంతంగా రేషన్ అందిస్తోంది. సన్నబియ్యం విషయంలోనూ రాష్ట్రం వ్యయం చేస్తోంది. అందుకే ఎవరు ఎంత ఇస్తున్నారు? ఎవరి ఖర్చెంత? అన్న పూర్తి లెక్కలు ప్రజల ముందు ఉండాలి.




## వచ్చే వారం నుంచి నోటిఫికేషన్ల జాతర!

### టీజీపీఎస్సీ కీలక ప్రకటన

- వచ్చే వారం నుంచి వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్లు
- పారదర్శకతే లక్ష్యంగా టీజీపీఎస్సీ నియామక ప్రక్రియ
- ప్రతి ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షల నిర్వహణకు సర్కార్ ప్లాన్

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తూ వచ్చే వారం నుంచి వివిధ శాఖల్లోని ఖాళీల భర్తీకి వరుసగా నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది.

హైదరాబాద్, ఆగస్టు 16 (సింగిడి)

## కల్తీని అరికట్టేందుకు 'టీజీ సేఫ్'

### ఒకే గొడుగు కిందకు ఆహార, ఔషధ శాఖలు



- ఆహార, ఔషధ నియంత్రణ శాఖలను విలీనం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం
- 'టీజీ సేఫ్' పేరిట కొత్త ఏకీకృత అథారిటీ ఏర్పాటు
- నూతన కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి అవినాశ్ మహంతి నియామకం

2

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ రెడీ

### అర్ధరాత్రి నుంచి విమాన సర్వీసులు.. వాణిజ్య సేవలు ప్రారంభం

- విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో వాణిజ్య కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేత
- తొలి రోజు హైదరాబాద్, ఢిల్లీ సహా పలు నగరాలకు 31 విమాన సర్వీసులు
- రికార్డు సమయంలో పూర్తయిన ప్రాజెక్టు

2



కాలువలో పడిన కారు

## నలుగురి గల్లంతు

### పశ్చిమ గోదావరిలో ఘోర ప్రమాదం

ఇరగవరం మండలం ఆయిలంపూడి లాకుల వద్ద ఘటన

## కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్ మాది సోషల్ జస్టిస్

కేసీఆర్ హయాంలో ఫ్యామిలీ జస్టిస్ అమలు చేస్తే.. తన హయాంలో సోషల్ జస్టిస్ చేస్తున్నాని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చినప్పటికీ అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. రక్తం పంచుకున్న సోదరికి సాయం చేయాల్సి వస్తుందని ఇంటి నుంచి బయటకు గెంటేసిన చరిత్ర కేటీఆర్‌ది అని ఆరోపించారు. హనుమకొండ జిల్లా పరకాలలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

*– పరకాల, ఆగస్టు 16 (సింగిడి)*

2





## తిరుమలలో భారీ రద్దీ

- దర్శనానికి సుదీర్ఘ నిరీక్షణ
- తిరుమలకు పోటెత్తిన భక్తులు
- శ్రీవారి సర్వదర్శనానికి 22 గంటల సమయం
- నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లు
- శనివారం 90 వేల మందికి పైగా స్వామివారి దర్శనం

2




## ఏపీ అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధం

2

### కీలక బిల్లులపై ఏపీ ప్రభుత్వం ఫోకస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయ సభలను సమావేశపరుస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. నేడు ఉదయం 9 గంటలకు శాసనసభ, 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. తొలిరోజే ఉభయ సభల బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశాలు నిర్వహించి సమావేశాల వ్యవధి, రోజువారీ కార్యక్రమాలను ఖరారు చేయనున్నాయి. ఈ దఫా సమావేశాలు సుమారు నాలుగు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

అమరావతి, ఆగస్టు 16 (సింగిడి)

## వనదేవతల సమక్షంలో చేయూత పింఛన్లకు శ్రీకారం



రామప్ప దేవాలయంతో సమానంగా సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని అభివృద్ధి: సీఎం రేవంత్ రెడ్డి

**పలువురు మహిళలకు కొత్త పింఛన్ మంజూరు పత్రాలు అందజేసిన సీఎం .. హ్యామ్ రోడ్ల పైలాన్‌ను ఆవిష్కరించిన రేవంత్**

వనదేవతలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్న సీఎం రేవంత్ రెడ్డి, రామప్ప దేవాలయంతో సమానంగా సమ్మక్క– సారలమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. చదువు ఒక్కటే ఉద్యోగాన్ని ఇవ్వదని, స్కిల్స్ కూడా నేర్చుకోవాలని, ఇంటర్ తర్వాత విద్యార్థులు స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. నైపుణ్యం ఉన్నవారికి జర్మని, జపాన్, కొరియా లో మంచి అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులకు జర్మని, జపాన్, కొరియన్ భాషలు నేర్పిస్తామని తెలిపారు.

*– మేడారం, ఆగస్టు 16 (సింగిడి)*

2 సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న రేవంత్



నవంబరు నెల ఆర్జిత సేవా టికెట్ల

## షెడ్యూల్ విడుదల

2

2026 నవంబర్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు, దర్శన టోకెన్లు, వసతి గదుల ఆన్‌లైన్ కోటా విడుదల షెడ్యూల్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది.

- తిరుమల (సింగిడి)

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
17-8-2026



# తాండూర్‌ను కమ్మేస్తున్న కాలుష్యం

## ఆందోళనలో స్థానిక ప్రజలు

**వికారాబాద్, ఆగస్టు 16(సింగిడి):** జిల్లా లోనే వాణిజ్యపరమైన పట్టణంగా ఖ్యాతి గాంచిన పారిశ్రామిక వాడ తాండూర్ కాలుష్యపు కోరల్లో చిక్కుకుని ఊపిరి ఆడక సతమతమవుతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం ఈ విషయం చర్చనీయాంశమైయిందని వాపోతున్నారు. సంబంధిత అధికారులనుండి ఏలాంటి స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని విచారం వ్యక్తం చేస్తున్నారు. తాండూర్ ప్రాంతం మైనింగ్ తవ్వకాలు, పరిశ్రమలు, రాయి కటింగ్ యూనిట్లు, భారీ వాహనాల రాకపోకలు, రోడ్లపై దుమ్ములాంటి అనేక కారణాలతో తాండూర్‌లో వాయు కాలుష్యం ప్రధాన సమస్యగా మారుతోందని అంటున్నారు. కాలుష్య నియంత్రణకు అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతు న్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో ఆశించిన మార్పు కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తాండూర్ కాలుష్యంపై గతంలోనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జీ టి ) దృష్టిసారించింది. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నివేదికల్లో కూడా తాండూర్‌లో ప్రధానంగా దుమ్ము కాలుష్యం, భారీ వాహనాల రాకపోకలు, రాయి కటింగ్, పాలిషింగ్ యూనిట్లు, రోడ్ల పరిస్థితి వంటి అంశాలు ప్రస్తావించబడ్డాయి. 2021లో తాండూర్‌లోని ఒక ప్రాంతంలో నిర్వహించిన పర్యావరణ పర్యవేక్షణలో పీఎం 10 132/ఎటగా నమోదైంది జాతీయ ప్రమాణం 100 స్ర/ఎటగా ఉంది. కాలుష్యాన్ని తగ్గించేందుకు వాహనాలను పూర్తిగా కవరింగ్ చేయడం, రోడ్లను తరచూ శుభ్రం చేయడం, నీటిని చల్లడం, రాయి వ్యర్థాలను రోడ్ల పక్కన వేయకుండా చూడడం, బైపాస్ రోడ్డును పూర్తి చేయడం వంటి చర్యలను అధికారులు సూచించారు.

**భారీ వాహనాలకు కట్టడి చేయాలి**

సిమెంట్, రాయి, ఇతర ముడి పదార్థాలను తరలించే వాహనాలను తప్పనిసరిగా పూర్తిగా కవరింగ్ చేయాలి. పట్టణం మధ్య నుంచి భారీ వాహనాల రాకపోకలను తగ్గించాలి. ప్రధాన రోడ్లను ప్రతిరోజూ యంత్రాలతో శుభ్రం చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో నిరంతరం నీటిని చల్లాలి. ఎన్ జీ టి కూడా రోడ్ల స్వీపింగ్, వాటర్ స్ప్రింక్లింగ్ పెంచాలని సూచించింది. రాయి కటింగ్ యూనిట్లపై కఠిన నిఘా ఉండాలని, రాయి చిప్స్, స్లర్రీని రోడ్ల పక్కన పడేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే యూనిట్లపై జరిమానాలతో పాటు అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సిమెంట్ పరిశ్రమల ఆన్‌లైన్ ఎమిషన్ మానిటరింగ్ వ్యవస్థలను నిరంతరం పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో కొన్ని పరిశ్రమల్లో కాలుష్య పరామితులు అధిగమించిన సందర్భాల్లో పర్యావరణ పరిహారం విధించినట్లు అధికారిక నివేదికల్లో ఉందని, బైపాస్ రోడ్డు పూర్తి చేయాలని పట్టణం మీదుగా వెళ్లే భారీ వాహనాల సంఖ్య తగ్గితే దుమ్ము కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లోనే బైపాస్ రోడ్డు అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలన్నారు. ప్రధాన రోడ్ల వెంట, పరిశ్రమల పరిసరాల్లో విస్తృతంగా మొక్కలు నాటి గ్రీన్‌బెల్ట్‌ను అభివృద్ధి చేయాలని ప్రజలకు రియల్‌టైమ్ సమాచారం.

తాండూర్‌లో పలు ప్రాంతాల్లో నిరంతర గాలి నాణ్యత మానిటరింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తాండూర్‌కు పరిశ్రమలు ఆర్థిక బలాన్ని ఇస్తే, అదే పరిశ్రమల కారణంగా ప్రజల ఆరోగ్యం దెబ్బతినకూడదని వారన్నారు. అభివృద్ధి పేరుతో కాలుష్యాన్ని భరించాల్సిన పరిస్థితి ప్రజలకు రాకుండా అధికారులు, పాలకులు కలిసి శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ఎన్ జీ టి సూచించిన చర్యలు కేవలం నివేదికల్లో కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా ప్రత్యేక కాలుష్య నియంత్రణ కార్యాచరణ రూపొందించాల్సిన సమయం ఆసన్నమైందని అంటున్నారు. కాలుష్య నియంత్రణపై పాలకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని మెజారిటీ ప్రజలు భావిస్తున్నారని పలువురు అంటున్నారు.

# సీరియల్ హత్యల గుట్టు రట్టు

- నిందితురాలు అరెస్ట్..
- జుడీషియల్ రిమాండ్‌కు తరలింపు
- బాలుడిని జువైనల్ హోమ్‌కు తరలింపు
- వివరాలు వెల్లడించిన సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్





**దుబ్బాక, ఆగస్టు 16 (సింగిడి):** దుబ్బాక మండలం రామక్కపేట గ్రామ శివారులో ఈ నెల 8న కలకలం రేపిన పాక్షికంగా కాలిన గుర్తుతెలియని మహిళ మృతదేహం కేసును సిద్దిపేట పోలీసులు ఛేదించారు. మృతురాలు భూంపల్లి గ్రామానికి చెందిన అతికం విజయ (45), భర్త రామస్వామిగా గుర్తించారు. బంగారం, నగదు కోసం తల్లి, బాలుడు కలిసి హత్యకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితురాలు చాకలి రజిత (38), భర్త దుబ్బయ్యను అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించగా, బాలుడిని జువైనల్ హోమ్‌కు పంపించారు. ఈ కేసు వివరాలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ వెల్లడించారు.

**రామక్కపేట శివారులో కాలిన మృతదేహం**

ఆగస్టు 8న ఉదయం రామక్కపేట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వనం నర్సయ్య పొలం సమీపంలోని రహదారి పక్కన పాక్షికంగా కాలిన మహిళ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానిక పోలీసులతో పాటు సీసీఎస్, ఇతర ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగించారు.

**సీసీటీవీ ఫుటేజీతో బయటపడిన అసలు విషయం**

దర్యాప్తులో మృతురాలు భూంపల్లి గ్రామానికి చెందిన అతికం విజయగా గుర్తించారు. దీంతో చుట్టుపక్కల గ్రామాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో కేసులో కీలక ఆధారాలు లభించాయి. డబ్బులు, బంగారం సులభంగా సంపాదించాలనే ఉద్దేశంతో చాకలి రజిత, ఒక బాలుడు కలిసి విజయను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. పోలీసుల ప్రకారం.. ఆగస్టు 8న నాయంత్రం విజయను కిరాణా దుకాణంలోకి పిలిపించి హత్య చేసి, అదే రోజు రాత్రి మృతదేహాన్ని ఎంఎ ఖా వాహనంపై రామక్కపేట గ్రామ శివారుకు తీసుకెళ్లి పెట్రోల్ పోసి కాల్చివేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**గతంలో మరో హత్య.. రాబరీ కేసు**

ఈ తల్లి, బాలుడి ప్రమేయంతో గతంలో కూడా మరో హత్య జరిగినట్లు పోలీసులు గుర్తించారు. మే 28, 2026న డబుల్ బెడ్‌రూం ఇళ్లలో నివాసం ఉండే కుంట రేఖను హత్య చేసి అచ్చుమాయిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో మృతదేహాన్ని కాల్చివేసినట్లు దర్యాప్తులో తేలింది.

అలాగే 2025 జూన్‌లో భూంపల్లి గ్రామానికి చెందిన అన్నపూర్ణ భర్త జెన్నారెడ్డిని ఉదయం వేళలో పాకింగ్ చేస్తుండగా దాడి చేసి, ఆమె మెడలో ఉన్న సుమారు 5 తులాల పుస్తెలతాడును దోచుకున్న ఘటనలోనూ వీరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

**రూ.10 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం**

నిందితుల నుంచి పోలీసులు 5.61 తులాల బంగారు ఆభరణాలు, 53 తులాల వెండి ఆభరణాలు, బ్లూ కలర్ ఎంఎ ఖా వాహనం, రూ.1,03,000 నగదు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

**మరో నలుగురిని టార్గెట్ చేసినట్లు వెల్లడి**

దర్యాప్తులో తల్లి, బాలుడి వ్యవహారశైలి గురించి పోలీసులు దిగ్భ్రాంతికర విషయాలను వెల్లడించారు. టీ పాయింట్ల వద్ద కూర్చుని ప్రజల కదలికలు, వారి ఆస్తులు, కుటుంబ వివరాలను గమనించేవారని తెలిపారు. ముఖ్యంగా ఒంటరిగా ఉండే మహిళలను లక్ష్యంగా చేసుకుని దోపిడీకి పాల్పడటంతో పాటు హత్యలకు కూడా పాల్పడినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రెండు హత్యలకు సంబంధించిన విషయాలు వెలుగులోకి రాగా, విచారణలో మరో నలుగురిని కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు తేలిందని పోలీసులు తెలిపారు. ప్రతి నేరం అనంతరం పోలీసుల దృష్టి వేరే వ్యక్తులు, వివాదాల వైపు మళ్లించే ప్రయత్నం చేసినట్లు వెల్లడించారు.

**లక్ష్యంగా ఎంచుకోవడానికి కారణాలు**

అతికం విజయకు పాలివారితో భూ వివాదాలు ఉండటంతో ఆమె కనిపించకుండా పోతే అనుమానం పాలివారిపైకి వెళ్లే అవకాశం ఉందని భావించినట్లు పోలీసులు తెలిపారు. కుంట రేఖ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటంతో ఆమెతో సోషల్ మీడియాలో మాట్లాడే వ్యక్తులపై అనుమానం వచ్చేలా చేయాలనే ఉద్దేశంతో ఆమెను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించారు. అన్నపూర్ణ ప్రతిరోజూ ఒంటరిగా వాకింగ్‌కు వెళ్లే అలవాటు ఉండటంతో ఆమెను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భూంపల్లి గ్రామానికి చెందిన మరో నలుగురిని కూడా హత్య చేసేందుకు నిందితులు టార్గెట్‌గా పెట్టుకున్నట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు.

**పోలీసు బృందానికి సీపీ అభినందనలు**

కేవలం వారం రోజుల వ్యవధిలోనే కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితురాలిని, బాలుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఈ కేసుతో పాటు గతంలో జరిగిన మరో హత్య, రాబరీ కేసులను కూడా విజయవంతంగా ఛేదించిన పోలీసు అధికారులను ఆమె అభినందించారు. కేసును ఛేదించడంలో కీలకపాత్ర పోషించిన సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుబ్బాక సీఐ రాజేష్, దుబ్బాక ఎస్ఐ కీర్తిరాజు, భూంపల్లి ఎస్ఐ రాజశేఖర్, మిరుదొడ్డి ఎస్ఐ సతీష్, ఎస్ఐ సైఫ్ అలీ, సిద్దిపేట డివిజన్ సిబ్బంది, సీసీఎస్ సదన్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ జానీరెడ్డి, సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని సీపీ అభినందించారు.

**ప్రజలకు పోలీసుల సూచనలు**

నిర్జన ప్రాంతాల్లో సంచరించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలి. గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలను వెల్లడించకూడదు. ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద సరైన బ్యాకప్‌తో కూడిన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సీసీటీవీ నిఘా మరింత బలోపేతమైందని పోలీసులు తెలిపారు. నేరాల ఛేదనలో సీసీటీవీ నిఘా కీలకంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ప్రజల భద్రత కోసం సిద్దిపేట పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని సీపీ రష్మీ పెరుమాళ్ స్పష్టం చేశారు.

## సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం

పెద్దకంజర్లలో వీధిదీపాలు ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్చెరు, ఆగస్టు 16 (సింగిడి):** గ్రామ అభివృద్ధికి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్ద కంజర్ల గ్రామంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ సారా లావణ్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో మూడు లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ దీపాలు, స్తంభాలను శనివారం రాత్రి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. ప్రధానంగా మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సొంత నిధులతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లిగల వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నసీమా బేగం నవాజ్, సల్మాన్, సీనియర్ నాయకులు రామచందర్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని విజయవంతం చేయండి

- దుర్గం మల్లికార్జున్ గౌడ్



**వికారాబాద్, ఆగస్టు 16(సింగిడి):** ఈ నెల 18న మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ దుర్గం మల్లికార్జున్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు వికారాబాద్ పట్టణంలోని బిజెఆర్ చౌరస్తాలో వేడుకలు ప్రారంభమవుతాయని, 10 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం ఉదయం 10:30 గంటలకు డాక్టర్ సత్యనారాయణ గౌడ్ నివాసంలో బందెయ్య గౌడ్ రచించిన పుస్తకావిష్కరణ జరుగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, నాగరాజ్ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు గౌడ సోదరులు, ప్రజలు విరివిగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులకు ప్రాధాన్యం

- కూన శ్రీశైలం గౌడ్
- సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా గాజుల రామారం, మహాదేవపురం డివిజన్లలో రూ. 1.16 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ లో రూ. 26.50 లక్షలతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మహాదేవపురం డివిజన్ పరిధిలోని యండమూరి లేఅవుట్‌లో రూ. 60 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి, శివపురం కాలనీలో రూ. 30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందని ఆయన విమర్శించారు. ప్రజల అవసరాలను తీర్చడంలో అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, సిహెచ్ బుచ్చిరెడ్డి, యాము సాగర్, దంపనబోయిన శ్రీనివాస్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు శ్రీనివాసరెడ్డి, దివాకర్, వెంకటేశ్వర్ రెడ్డి, సుమన్ రెడ్డి, శ్రీధర్, తిరుపతి రెడ్డి, నాగరాజు, ప్రసాద్ రెడ్డి, మహేష్, రాజేష్‌గౌడ్, ఏకాంబరం, సుమన్, ధనరాజ్, చంద్రశేఖర్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి అందరి భాగస్వామ్యం అవసరం



**అల్వాల్, ఆగస్టు 16 (సింగిడి):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని వజ్ర ఎంక్లేవ్‌లో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని వజ్ర ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యులు పిలుపునిచ్చారు. ఆలయంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, నిర్వహణను క్రమబద్ధీకరించడంతో పాటు ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఆలయ పరిశుభ్రతను కాపాడుతూ భక్తిశ్రద్ధలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం కాలనీవాసులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ. మహిపాల్ రెడ్డి, సీహెచ్. సంతోష్, శ్రీధర్, నాగేశ్వరరావు, టీవీ ప్రవీణ్ కుమార్, సదాశివరావు, పుల్లారావు, శ్రీనివాస్, మధుకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐవోఎంటీ కమ్యూనికేషన్‌పై పరిశోధనకు పీహెచ్.డీ.



**పటాన్చెరు, ఆగస్టు 16 (సింగిడి):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకుడు షేక్ జానీ బాషా డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'సురక్షిత ఐవోఎంటీ కమ్యూనికేషన్ కోసం శక్తి సామర్థ్యం గల, డేటా గోప్యతా పరిరక్షణ, ప్రమాణీకరణ పథకం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సునీతా పాండా ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, సకాలంలో విశ్లేషణ, రోగ సంరక్షణ కోసం ఆరోగ్య సంరక్షణ సర్వర్లకు సురక్షితమైన ప్రసారాన్ని నిర్ధారిస్తూనే, వైద్య డేటాను శక్తి-సమర్థవంతంగా సేకరించడానికి వీలు కల్పించే ఒక సమీకృత ఫ్రేమ్ వర్కును ప్రతిపాదిస్తుందని తెలియజేశారు. పరిశోధనలో భాగంగా, డాక్టర్ జానీ బాషా కోసం ఎనర్జీ అవేర్ లింక్ ఎఫిషియంట్ రూటింగ్ అనే ఒక వినూత్న రూటింగ్ ప్రోటోకాల్‌ను అభివృద్ధి చేశారన్నారు. ఇది మిగిలిన శక్తి, దూరం, లింక్ నాణ్యత, హాప్ కౌంట్ వంటి అంశాల ఆధారంగా అత్యంత సమర్థవంతమైన కమ్యూనికేషన్ మార్గాన్ని ఎంపిక చేయడం ద్వారా డేటా ప్రసారాన్ని ఆప్టిమైజ్ చేస్తుందని తెలిపారు. ఈ విధానం వైర్‌లెస్ బాడీ ఏరియా నెట్ వర్కుల్లో నెట్ వర్క్ జీవితకాలాన్ని, కమ్యూనికేషన్ విశ్వసనీయతను మెరుగుపరుస్తుందన్నారు. ఈ పరిశోధన, ఇంప్రూవ్డ్ విండ్ ఆప్టిమైజేషన్ అల్గారిథం ద్వారా ఆప్టిమైజ్ చేసిన హైబ్రిడ్ క్లాసిఫైయర్‌ను ఉపయోగించి సింక్ నోడ్ కోసం ఒక అధునాతన ప్రమాణీకరణ యంత్రాంగాన్ని కూడా పరిచయం చేసిందని పేర్కొన్నారు. గోప్యత, భద్రతను మరింత బలోపేతం చేయడానికి, క్రోనికర్ ఉత్పత్తి ఆధారంగా ఒక ఆప్టిమైజ్ చేసిన క్రిప్టోగ్రాఫిక్ కీ జనరేషన్ పద్ధతిని అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఇది డేటా సమగ్రత, గోప్యతను కాపాడుతూనే, సింక్ నోడ్లు, సర్వర్ల మధ్య సురక్షితమైన ఆరోగ్య సంరక్షణ డేటా మార్పిడిని నిర్ధారిస్తుందన్నారు. డాక్టర్ జానీ బాషా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.ఎం.ప్రశాంత్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించినట్టు పేర్కొన్నారు.

## మల్లికార్జున స్వామి, బంగారు మైసమ్మకు ఎమ్మెల్సీ ప్రత్యేకపూజలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం (బోరమ్మగుడి) వార్షికోత్సవం, శ్రీ భౌరంపేట్ బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా ఆదివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులచే ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, భౌరంపేట్ గ్రామంలో శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని, అమ్మవారిని ఆయన వేడుకున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫిజీషియన్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభం




**అల్వాల్, ఆగస్టు 16(సింగిడి):** పంచశీల్ కాలనీ హై టెన్షన్ రోడ్ అల్వాల్ లో అన్నల్ ఫిజీషియన్ అ డెంటల్ క్లినిక్ డాక్టర్ జలగం తిరుపతి రావు ఫిజీషియన్ మరియు డాక్టర్ జలగం సరిత డెంటల్ స్పెషలిస్ట్ క్లినిక్ ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి క్లినిక్ ని డాక్టర్ బి శ్రీనివాస్ గాంధీ ప్రొఫెసర్, డాక్టర్ పి శ్రీనివాస్ నిలవర్ ప్రొఫెసర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. గతంలో జలగం తిరుపతిరావు గారు నిజామాబాద్ లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ గా సుదీర్ఘ సేవలు అందించడం జరిగింది, ఫిజిషియన్‌గా నిజామాబాదులో ప్రజలకు అనేక రకాల సేవలు అందించడం జరిగింది, వారు ప్రస్తుతం గాంధీ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ గా పని చేస్తూ ఉన్నారు. వీరు ముఖ్యంగా డయాబెటిస్, ఫీవర్ మరియు ఒబెసిటీకి సంబంధించిన సేవలు అందించడంలో సుదీర్ఘ అనుభవం కలిగినటువంటి వైద్యులు, వీరు అల్వాల్ లో క్లినిక్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని పరిసర కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమానికి పరిసర కాలనీలయిన హెచ్ఏఎల్ కాలనీ, మంగాపురం, పంచశీల కాలనీ, అల్వాల్ హిల్స్, మంజీరా కాలనీ, సిటిజన్ కాలనీకి సంబంధించిన కాలనీ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

Editorial

## వీధి శునకాలకు వింత వ్యాధులు

ఉభయ తెలుగు రాష్ట్రాలలో వీధి కుక్కలు వింత వ్యాధిబారిన పడుతూ వున్నాయి ప్రతి గ్రామము పట్టణం నగరాల లో ఎక్కడ చూసినా చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న శునకాలు కనినిపిస్తున్నాయి. వెంట్రుకలు మొత్తం ఊడిపోయి, శరీరం కమిలిపోయి పుండ్లు పడ్డాయి. వ్యాధి తీవ్రత అధికంగా వున్న కుక్కలు తీవ్రంగా నీరసించి, ఆహారం తినలేక కదల్లేని స్థితిలో వున్నాయి. ఈ తరహా కుక్కలు కొద్ది రోజులకే మృత్యువాత పడుతున్నాయి. వీటి పరిస్థితిని చూసి పలువురు జంతు ప్రేమికులు ఆవేదన చెందుతున్నారు.వీధి కుక్కల్లో సాధారణంగా మాంజ్, సార్కోపిక్ మాంజ్, డెమాడిక్ట్ మాంజ్ రకం వ్యాధులబారిన పడతాయుని పశువైద్యనిపుణులు చెబుతున్నారు. సార్కోపిక్ మాంజ్ సూక్ష్మమైన క్రిముల వల్ల వీధి కుక్కలకు సోకుతుందని, ఇది ఒక కుక్క నుంచి మరో కుక్కకు వేగంగా సంక్రమిస్తున్నదని, దీనిబారిన పడిన కుక్కలకు విపరీతంగా దురదపుట్టి, చర్మం ఎర్రబడిపోతుందని అన్నారు. వీధి కుక్కలకు సరైన ఆహారం లభ్యం కాని పరిస్థితుల్లో డెమోడిక్ట్ మాంజ్ అనే చర్మ సంబంధిత వ్యాధి సోకుతుంది. గోమారులు, చిలకలు అని పిలిచే పరాన్నజీవులు వీధి కుక్కల రక్తాన్ని తాగడం వల్ల టిక్ ఫీవర్ వంటి ప్రాణాంతక జ్వరాల బారిన పడుతుంటాయి. వీటితో పాటు ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా వీధి కుక్కలు చర్మ సంబంధిత వ్యాధిబారిన పడతాయని చెబుతున్నారు.చర్మ వ్యాధులబారిన పడిన కుక్కలు సంచరించే ప్రదేశాల్లో మనుషులు కూడా కొంతమేర వీటిబారిన పడే అవకాశం వుందని పశువైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల వీధి కుక్కలకు సోకిన చర్మవ్యాధుల నియంత్రణకు వ్యాక్సిన్లు వేయడంతోపాటు, వాటికి సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయాలని సూచిస్తున్నారు.

వీధి కుక్కల సంతతి నియంత్రణ కోసం సుప్రీంకోర్టు ప్రత్యేకంగా మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రత్యేకంగా సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, వీధుల్లో సంచరిస్తున్న కుక్కలను పట్టుకొని వీటికి తరలించాలని స్పష్టం చేసింది. అనంతరం సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేసి, కొద్ది రోజులపాటు కేంద్రంలోనే వుంచాలి. తరువాత వాటిని తిరిగి ఆయా వీధుల్లోనే విడిచిపెట్టాలి. దీంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం.. వీధి కుక్కల నియంత్రణ, సంరక్షణ చర్యలుచేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కానీ ఇంతవరకు ఎక్కడా కేంద్రాలను తెరవలేదు. వీధి కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయలేదు.కొన్ని కుక్కలకు రేబిస్ సోకి వింతగా ప్రవర్తిస్తున్నాయి కుక్కల వ్యాధులను గుర్తించి వానికి టీకాలు వేయాలి ప్రజలు కూడా కుక్క కాటు కు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**కామిడి సతీష్ రెడ్డి**
**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

## "సంతాన వరదాయిని గరుడ పంచమి"

**(శ్రావణ శుక్ల పంచమి గరుడ పంచమి సందర్భంగా)**

శ్రావణ శుక్ల పక్ష పంచమి "నాగ పంచమి"తోపాటు "గరుడ పంచమి" అని కూడా పేరు. ఈ దినం నాడు నాగుల నుంచి రక్షణ పొంది, నాగదోషం తగులకుండా పిల్లలను కాపాడుకొనేందుకు, నిర్మలమైన మనస్సు, తెలివైన పిల్లలు పుట్టడం కోసం చేసే గరుడ పంచమి నాడు గరుడ పూజ ఆచారంగా ఉంది. మేరు పర్వతంతో సమానమైన శరీరం కలవాడు, సప్త సముద్రాల్లోని



జలాన్నంతటినీ ఒక్కరెక్క విసురుతో ఎగరగొట్టగల రెక్కల బలం కలవాడు. అందువలనే గరుడునికి సుపర్ణుడు అను పేరు సార్ధకమైనది. గరుత్మంతుడు మహా విష్ణువుకు వాహనంగా ప్రసిద్ధుడు. మహాబలశాలి. విష్ణువు ఎక్కడికి వెళ్ళాలన్నా గురుడవాహనుడై వెళ్ళి, ఆపన్నుల రక్షణ గావిస్తారు. వ్యాస మహర్షి విరచిత అష్టాదశ పురాణాలలో మరణానంతర నరక లోక వర్ణన, పాపాలకు విధించ బడే శిక్షలు, ప్రాయశ్చిత్తాలు, పుణ్య సాధనా మార్గాలు, పితృకార్య వివరాలతో 18 వేల శ్లోకాలు గల గరుడ పురాణం ఒకటి. అధర్వణ వేదంలో గరుడోపనిషత్తులో విషదహార అని వైనతేయ ప్రస్తావన ఉంది. గరుడ పంచమికి సంబంధించి భవిష్యత్ పురాణంలో ప్రస్తావన ఉంది. సముద్ర మధనంలో " ఉచ్చైశ్రవం" అనే గుఱ్ఱం ఉద్భవించింది. అది శ్వేతవర్ణం కలది. కశ్యపుడు, వినతల కుమారుడు గరుడుడు. ఓ రోజు వినత ఆమె తోడు కోడలు కద్రువ విహార సమయంలో ఆ తెల్లటి గుఱ్ఱాన్ని చూశారు. కద్రువ, వినతతో గుఱ్ఱం తెల్లగా ఉన్న తోకమాత్రం నల్లగా ఉంది అని చెప్పగా, వినత గుఱ్ఱం మొత్తం తెల్లగానే ఉంది అని చెప్పింది. వాళ్ళిద్దరు ఒక పందెం వేసుకొన్నారు. గుఱ్ఱపు తోక నల్లగా ఉంటే వినత కద్రువకు దాస్యం చేయాలని, గుఱ్ఱం మొత్తం తెల్లగా ఉంటే వినతకు కద్రువ దాస్యం చేయాలని పందెం. కద్రువ తన కపటబుద్ధితో, తన సంతానమైన నాగులను పిలిచి అశ్వవాలాన్ని పట్టి వ్రేలాడమని కోరగా. దానికి వారెవ్వరు అంగీకరించలేదు. అందుకు కోపగించిన కద్రువ " జనమేజయుని సర్పయాగంలో నశించాలని" శపించింది. ఒక్క కర్కోటకుడు అనే కుమారుడు అశ్వవాలాన్ని పట్టి వ్రేలాడి తల్లి పందాన్ని గెలిపించాడు. కశ్యప ప్రజాపతి తన భార్యలైన వినత, కద్రువకు సంతాన ప్రాప్తికై పుత్ర కామేష్టి యాగం చేసిన ఫలితంగా, సతుల కోరికలపై కద్రువకు వెయ్యి అండాలు, వినతకు రెండు అండాలు పుడ తాయి. కద్రువ అండాల నుండి వాసుకి, ఆది శేషుడు, ఆదిగా వేయి పాములు జన్మిస్తాయి. వినత తొందర పడి ఒక అండాన్ని చిదమగా కాళ్ళు లేని, మొండెం మాత్రమే గల అనూరుడు జన్మిస్తాడు. దానితో తన సవతికి, తన తల్లి దాసీగా ఉండాలని అనూరుడు శాపమిచ్చి, రెండవ అండం జాగ్రత్తగా దాచితే, దానినుండి జన్మించిన వాడే దాస్య విముక్తి కలిగిస్తాడని చెపుతూ, సూర్యునికి అనూరుడు రథ సారధిగా వెళతాడు. తర్వాత గరుత్మంతుడు జన్మిస్తాడు. శ్రావణ శుద్ధ పంచమి నాడు గరుత్మంతుడు అమృతాపహరణం చేసినందున గరుడ పంచమి అనే పేరు వచ్చింది. గరుడుడు అమృతం తెచ్చి తన సవతి తల్లికి ఇచ్చి కన్నతల్లికి దాస్య విముక్తి గావించాడు. అయితే ఇంద్రునితో గరుడుని ఒడంబడిక కారణంగా, అమృతం నాగులకు లభించలేదు. కనుక వారు అసంతృప్తులైనారు. అసంతృప్తులైన నాగులకు తృప్తి కలిగించడం కోసం వాటికి పూజలు జరపడం విరోధితో జతపడిన పర్వంగా భావిస్తారు. పురాణ గాధలు చూస్తే నాగులకు, గరుడుడికి విరోధమున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విరోధంలో గరుడుడు విజేతగా నిలుస్తాడు. భారత దేశంలో కొన్ని చోట్ల గరుడుడు పరాజి తుడైనట్లు గాథలున్నాయి. గరుత్మంతుడికి, నాగరాజైన తక్షకునికి ఒకసారి యుద్ధం జరగగా, గరుడుడు ఓడి పోవడం జరిగింది. నాగ ప్రతిమ గల యంత్రపు బిళ్ళను మెడలో వేలాడ తీసుకుని ఉండే షరతుపై ఇరువురికి రాజీ కుదిరింది. వంగదేశంలో ఈ పురాణ కథ ఉంది. సర్పరాజుకు, గరుత్మంతుడు నమస్కరిస్తూ ఉన్నట్లు శిల్ప ఖండాలు కూడా నేపాళం తదితర ప్రాంతాలలో ఉన్నాయి. వ్రత రత్నాకరంలో గరుడ పంచమి ప్రస్తావన ఉంది. పంచాంగాలలో సైతం నాగ పంచమి, గరుడ పంచమి రెంటినీ పేర్కొంటారు. విష్ణువుకు గరుడుడు వాహనం కావడం వల్ల, వైష్ణవాలయాలలో ఆ వాహనాలు ఉండడం వాటి మీద స్వాముల ఊరేగింపులు జరపడం పరిపాటి. దేవాలయాల్లో గరుడ వాహనాలను గమనిస్తే, ఒక మోకాలు వంచి, మరో మోకాలు మీద నిటారుగా కూర్చొని రెండు చేతులనూ చాచి మూలవిరాట్టును చూస్తూ ఉంటాడు. దాని అంతరార్థం " స్వామి నా కర్తవ్య నిర్వహణ కోసం నేను ఏ క్షణంలోనైనా సిద్ధమే" అని. సర్వశక్తి సంపన్నుడు అయి ఉండి, సవతి సోదరులను వీపున మోస్తూ, అవమానాలను ఓర్చి, తల్లికి, తనకూ గల దాస్య బంధనాలను తెంపి, మహా విష్ణువుకు వాహనంగా వినుతికెక్కిన వినతా పుత్రుడైన వైనతేయుడు ప్రాతఃస్మరణీయుడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

## చందమామతో కొడవటిగంటి
# విడదీయరాని అనుబంధం

### ఆగస్టు 17...కొడవటిగంటి కుటుంబరావు వర్ధంతి



దాదాపు ముప్పై సంవత్సరాలుగా "చందమామ" సంపాదకవర్గంలో ముఖ్యుడిగా వుంటూ, 'చంద మామ' అభివృద్ధికి దోహదం చేసిన సుప్రసిద్ధ రచయిత కొడవటిగంటి కుటుంబరావు. ''చందమామ'ను అభిమానించే అసంఖ్యాక పాఠకులు, అభిమానుల హృదయాలలో చిరస్థాయిగా ఆయన నిలిచి పోయారు. కథకుడుగా, విమర్శకుడిగా, వ్యాస, నవలా రచయితగా ఆయన సాధించిన ఖ్యాతి తెలుగు పాఠక లోకానికి సుపరిచితమే. 'చందమామ'లో ఎవరు ఏ కథ రాసినా, ఆ కథకు మెరుగులు దిద్ది, అందం తెచ్చి, చదివింప జేసిన ఘనత ఆయనది. తన అనుభ వాన్ని రంగరించి, సులభ భాషలో చందమామ పాఠకులకు ఆయన అందించిన వేలాది కథలు బాల సాహిత్యంలో ఆణి ముత్యాలు.

చక్రపాణి ఆశయాలను సాకారం చేసి, చందమామకు ప్రత్యేకత కల్పించి, తన ప్రతిభతో పాఠక లోకాన్ని తక్కిన పత్రికలను కాదని చందమామ వైపు ఆకర్షింప చేసిన మేధావి కొడవటిగంటి.

తెలుగు రచయితల్లో సుప్రసిద్ధ చెందిన వారిలో కొడవటిగంటి కుటుంబరావు ఒకరు. సమకాలీన మానవ జీవితాన్ని సునిశితంగా పరిశీలించి తన రచనలతో సహజత్వాన్ని సుసంపన్నం చేసిన సాహితీవేత్త ఆయన. తెలుగు మధ్య తరగతి కుటుంబాలను (కొంత ఎక్కువగా బ్రహ్మణ కుటుంబాలను) నిశితంగా పరిశీలించి వాటికి సంబంధించి ఎన్నో ఇతివృత్తాలను తన కథల్లోకి ఆయన తీసుకొన్నారు. జాతకాలు -- వాటి ప్రభావాలు, మత పరమైన మూఢ విశ్వాసాలు, పిల్లల్ని పెంచటంలో పెద్దవాళ్ళ మూర్ఖ త్వాలు, సామాజిక స్పృహ లేని వ్యక్తులు, మధ్య తరగతి మానవ సంబంధాలు, ముఖ్యంగా స్త్రీ -- పురుష సంబంధాలు, అందులో దాంపత్యేతర సంబంధాలు ఆయన రచనల్లో ప్రధాన వస్తువులు.

కొడవటి గంటి కుటుంబరావు (1909 అక్టోబర్ 28 – 1980 ఆగష్టు 17), ప్రసిద్ధ తెలుగు రచయిత, హేతువాది. "కొకు" గా చిరపరిచితు డైన ఆయన తన యాభై ఏళ్ళ రచనా జీవితంలో పది వేల పేజీలకు మించిన రచనలు చేసాడు. చందమామ పత్రికను తీర్చిదిద్దిన ప్రముఖులలో ఆయన అగ్రగణ్యులు.


కుటుంబరావు గుంటూరు జిల్లా, తెనాలి లోని ఒక మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మిం చారు. తెనాలిలో పాఠశాల చదువు 1925 వరకు సాగింది. చిన్న వయసులోనే 1914లో తండ్రీ, 1920లో తల్లీ మరణించడంతో మేనమామ వద్ద పెరిగారు. ఆయన చిన్నతనం గ్రామీణ జీవితంతో పెనవేసుకు పోయింది. కవీ, రచయితా అయిన అన్నయ్య వెంకట సుబ్బయ్య ద్వారా ఆయన సాహితీ రంగ ప్రవేశం జరిగింది. ఆ కాలంలోనే ఆయనకు పాశ్చాత్య సాహిత్య పరిచయం జరిగింది. పదమూడేళ్ళ లేత వయసులోనే కొన్ని పద్యాలు, ఒక అసంపూర్ణ థ్రిల్లరు నవలా రాసారు. కొద్ది కాలం లోనే వాటిని వదిలి పెట్టారు. 1925లో ఉన్నత విద్య పూర్తికాక ముందే 11 ఏళ్ళ పద్మావతితో ఆయన పెళ్ళి జరిగింది. 1925 నుండి 1927 వరకు గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో ఇంటర్మీడియేటు చదివాక, 1927–29 కాలంలో మహారాజా కళాశాల, విజయ నగరంలో బియ్యే ఫిజిక్సు చదివారు. ఈ కాలంలోనే రచనా వ్యాసంగాన్ని సీరియస్ గా మొదలు పెట్టాడు. బియ్యే చివరికి వచ్చేసరికి ఆయన నాస్తికునిగా మారిపోయారు.

1929లో కాశీ హిందూ విశ్వ విద్యాలయంలో ఎం.ఎస్.సి ఫిజిక్సులో చేరారు. 1930లో ఆయన తొలిరచన సినిమా ఓరియంటల్ వీక్లీలో ప్రచురిత మైంది. ఆయన మొదటి కథ ప్రాణాధికం గృహలక్ష్మి మాస పత్రికలో అగ్రస్థానం పొందింది. కారణాంతరాల వల్ల ఎం.ఎస్.సి రెండో సంవత్సరం చదువు ఆగిపోయింది. 1931లో కొంతకాలం పాటు వరంగల్ లో ఉండి పిల్లలకు ప్రైవేట్లు చెప్పారు. చక్రపాణి, పిల్లలమర్రి బాలకృష్ణ శాస్త్రి, పిల్లలమర్రి సాంబశివ రావులతో కలిసి యువ ప్రెస్‌ను స్థాపించి యువ పత్రికను ప్రారంభించారు. 1940 – 42 మధ్య కాలంలో ఆంధ్ర పత్రికలో పని చేసారు. ఆ సమయంలో జరుక్ శాస్త్రి (జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రి) ఆయనకు సహోద్యోగి. 1942 లో నాలుగు నెలల పాటు ఒక మెటలు కర్మాగారంలో పని చేసారు. 1942 జూలై నుండి 1943 జనవరి వరకు సిమ్లాలో జాతీయ యుద్ధ ప్రచారక సమితిలో కాపీ రైటరుగా పనిచేసారు. 1944లో ఒడిషా జయపూరులో ఇన్స్పెక్టరేట్ ఆఫ్ మెటల్ అండ్ స్టీల్‌లో ఆర్నెల్ల పాటు ఫోర్మనుగా పనిచేసారు. 1948లో మూణ్ణెల్ల పాటు బొంబాయి ఎయిర్ ఇండియా కార్యాలయంలో ఎకౌంట్సు క్లర్కుగా పనిచేసారు. 1948లో ఆంధ్రపత్రిక దినపత్రికలో చేరి 1950–51లో వారపత్రిక సంపాదకత్వం నిర్వహించారు.

జగత్తులో స్థలము, కాలము అనే రెండు కొలతలే కాకుండా బుద్ధి అనేది కొలతగా పనిచేస్తుంది అనే సిద్ధాంతాన్ని... బుద్ధికొలత వాదం అనే పేరుతో ఆయన ప్రతిపాదిం చారు. ఈ ప్రతిపాదన అనేక చర్చలకు దారితీసింది. 1937లో రాసిన ఆయన రచన కారుణ్యం ముందు మాటలో...

నాకు ఒకటే ఆశయం -- నా రచనల వల్ల కూడా మనోవికాసం పొంద దగిన వాళ్ళు తెలుగు వాళ్ళలో ఉండి తీరాలి. వారందరూ నా కథలు చదవాలని నా కోరిక. వారందరికీ నా రచనల మీద ఎంత త్వరగా ఏవగింపు కలిగితే అంత ఉపయోగం చేసిన వాణ్ణవుతాను తెలుగు సారస్వతానికి. అప్పటికి తెలుగు సారస్వతానికి నాతో పని అయిపోతుంది. నా కథలు చిరస్థాయిగా ఉండిపోవాలనే ఆశ నాకు ఏకోశానా లేదు. ఇంకా ఎప్పుడో పుట్టబోయే వాళ్ళ కోసం రాస్తున్నాననే అహంకారం కూడా నాకు లేదు. నేను ఆకాశం నుంచి ఊడిపడలేదు... అని తన మనసు లోని మాటను స్పష్టం చేశారు.

1952, జనవరి 1 నుండి చనిపోయే వరకూ చందమామలో పనిచేసి ఆ పత్రిక అత్యున్నత స్థితికి రావటానికి నిర్విరామ కృషి సలిపారు.



**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్**
**జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

# సిమెంట్ రోడ్డు పనులకు విద్యుత్ స్తంభాలు అడ్డంకి

- స్తంభాలు తొలగించకుండానే రోడ్డు నిర్మాణం
- ప్రజాధనం వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల విజ్ఞప్తి



**కరీంనగర్, ఆగస్టు16(సింగిడి):** నగరం లోని 37డివిజన్ గాయత్రీ నగర్ లో జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు ఇబ్బందికరంగా మారాయని కాలనీవాసులు తెలిపారు. ముఖ్యంగా రహదారి మలుపులో రెండు స్తంభాలు ఉండటంతో ఆటోలు, కార్లు కాలనీలోకి రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత స్తంభాలను తొలగిస్తే రహదారిని తిరిగి పగులగొట్టాల్సి వస్తుందని, దీంతో లక్షల రూపాయల ప్రజాధనం వృథా అయ్యే అవకాశం ఉందని, కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లగా నగరపాలక సంస్థ విద్యుత్ విభాగం అధికారులను సంప్రదించాలని సూచించినట్లు తెలిపారు. దానితో స్థానిక కార్పొరేటర్‌ను సంప్రదించగా విద్యుత్ శాఖ సహాయ ఇంజినీర్‌కు ఇప్పటికే సమాచారం ఇచ్చామని, అధికారులు వచ్చి స్తంభాలను తొలగిస్తారని చెప్పినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. స్తంభాలు తొలగించకుండానే రోడ్డు పనులు కొనసాగించడం వల్ల భవిష్యత్‌లో రహదారిని మళ్లీ తొలగించాల్సి వస్తుందని ప్రజాధనం వృథా అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. దీనిపై నగరపాలక సంస్థ కమిషనర్, మేయర్ వెంటనే స్పందించి స్తంభాలను తొలగించే వరకు రోడ్డు పనులను నిలిపివేసి, అనంతరం నిర్మాణ పనులు చేపట్టాలని గాయత్రీనగర్ వాసులు కోరారు. స్థానిక కార్పొరేటర్ ప్రత్యేక చొరవ తీసుకుని కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు, ప్రభుత్వ ధనం వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని కాలనీ పెద్దలు అన్నారు.

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి



**జమ్మికుంట ఆగస్టు 16 (సింగిడి):** యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని జమ్మికుంట మండలం అంకుశ పూర్ గ్రామ సర్పంచ్ కవిడె కుమారస్వామి 16వ వార్డు కౌన్సిలర్ కుతాటి తిరుపతి పిలుపునిచ్చారు . జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో వాలీబాల్ టోర్నమెంట్ను శనివారం నిర్వహించారు టోర్నమెంట్ లో భాగంగా 12 టీములు పాల్గొనగా మొదటి విజేతగా వీణవంక మండలం మండలం మల్లారెడ్డి పల్లె వాలీబాల్ టీం గెలుచుకోగా ద్వితీయ విజేతగా ఇల్లంతకుంట మండలం సిరిసేడు టీం గెలుచుకుంది ఈ సందర్భంగా నగదు బహుమతిని 16వ వార్డు కౌన్సిలర్ కుతాటి తిరుపతి 8000 వేల రూపాయలను నగదును టోపీలను జమ్మికుంట మండలం అంకుశ పూర్ గ్రామ సర్పంచ్ కవిడె కుమారస్వామి గెలుపొందిన టీములకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆవుల తిరుపతి పోట్టాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయీ సేవలు చిరస్మరణీయం



- కరీంనగర్‌లో ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయీ వర్ధంతి వేడుకలు

**కరీంనగర్, ఆగస్టు16(సింగిడి):** భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ వర్ధంతి వేడుకలను ఆదివారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ, దేశ సమగ్రత, అభివృద్ధికి వాజ్‌పేయీ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పోఖ్రాన్ అణు పరీక్షలతో భారత్‌ను శక్తివంతమైన దేశాల సరసన నిలిపారని, స్వర్ణ చతుర్భుజి, ప్రధానమంత్రి గ్రామీణ రహదారుల పథకం వంటి కార్యక్రమాలతో దేశ మౌలిక వసతుల అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. రాజకీయాల్లో ఉన్నత విలువలను పాటించిన వాజ్‌పేయీ పార్టీలకు అతీతంగా అందరి గౌరవాన్ని పొందిన గొప్ప పరిపాలనాదక్షుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరెళ్ల ప్రవీణ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంఘ నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మోతే గంగారెడ్డి, కోశాధికారి వైద రామానుజం, నాయకులు ముత్యాల జగన్‌రెడ్డి, నక్క ప్రమోద్, గడ్డం అరుణ్, దయ్యాల మల్లేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు పరామర్శ



**కాటారం, ఆగస్టు 16(సింగిడి):** మండలంలోని గంగారం గ్రామానికి చెందిన రైతు కట్టెకోళ్ల బాపు, అతడి కుమారుడు మనోజ్ 2 రోజుల క్రితం పొలం వద్ద మోటర్ ఆన్ చేయబోయి విద్యుదాఘాతంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తెప్పల దేవేందర్ రెడ్డి , మాజీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి , డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వంశీ వర్ధన్ రావు, ఏఎంసీ డైరెక్టర్ పిల్లమరి రమేష్, గంగారం గ్రామ సర్పంచ్ బండం శోభారాణిరాంరెడ్డి, నాయకులు కొట్టే ప్రభాకర్, వార్డు సభ్యులు నరేష్, మంతెన వ-నజ-వసంత్, తదితరులు ఉన్నారు.

## అదుపుతప్పిన బైక్.. యువకుడి మృతి





**కాటారం, ఆగస్టు 16 (సింగిడి):** బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమలాపూర్ క్రాస్ సమీపంలోని 353(సీ) జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. కాటారం మండలం మద్దులపల్లికి చెందిన పొట్ల లక్ష్మణ్ రాజు (20) శుక్రవారం సాయంత్రం బంధువుల ఇంటికి వెళ్తున్నానని తల్లికి చెప్పి బైక్‌పై బయలుదేరాడు. అయితే తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఆదివారం రహదారి పక్కన అడవిలో బైక్‌తో సహా లక్ష్మణ్ రాజు మృతదేహాన్ని పశువుల కాపరులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన కాటారం ఎస్సై శ్రీనివాస్ బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. మృతుడి తల్లి మల్లక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# తీగలగుట్టపల్లి ఆర్‌ఓబీ ఎప్పుడు పూర్తవుతుంది

- మూడేళ్లుగా కొనసాగుతున్న నిర్మాణం. రవాణా కష్టాలు పరిష్కరించాలని కాంగ్రెస్ ధర్నా
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య



**కరీంనగర్, ఆగస్టు16(సింగిడి ):** తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజల రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మూడేళ్లుగా పనులు కొనసాగుతున్నా పూర్తి కాకపోవడంతో రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు గుంతల రహదారిపై ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు సూచన మేరకు ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్ సమీపంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓబీ నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఆకుల నరసయ్య మాట్లాడుతూ, ఐదు నిమిషాల్లో చేరాల్సిన దూరానికి గంట సమయం పడుతోందని, గుంతల రహదారితో వాహనదారులు, ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిర్మాణ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి చేసి ఆర్‌ఓబీని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎంపీ బండి సంజయ్ చొరవ తీసుకుని పనులను వేగవంతం చేయాలని కోరారు. ఆర్‌ఓబీ పూర్తయితే తీగలగుట్టపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు నగరంలోని పలు ప్రాంతాలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బానోతు భాస్కర్ నాయక్, సీనియర్ నాయకులు కాసెట్టి శ్రీనివాస్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కొలగాని అనిల్, మనోహర్, రాము, మహిళా నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చిన ఎర్రగుంటపల్లె యువకులు



**కాటారం, ఆగస్టు 16(సింగిడి):** మండలంలోని ఎర్రగుంటపల్లెలో 'మన పల్లె.. మన కుటుంబం' నినాదంతో యువకులు సామాజిక బాధ్యత చాటుకున్నారు. గ్రామంలోని ప్రధాన అంతర్గత రహదారులపై గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించిన యువకులు స్వచ్ఛందంగా శ్రమదానం చేపట్టారు. ఇసుక, కంకర, సిమెంట్‌ను సమకూర్చుకుని రహదారులపై ఉన్న గుంతలను పూడ్చివేశారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రమాదాల ముప్పు కూడా తగ్గే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. ప్రజల సమస్యను గుర్తించి సొంతంగా ముందుకొచ్చి శ్రమదానం చేసిన యువకులను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు సభ్యుడు మానేం రాజబాబు, ఎర్రగుంటపల్లి యూత్ అధ్యక్షుడు ఇప్పలపల్లి దేవేందర్, ఉప్పు సంతోష్, పైడాకుల మహేందర్, మాచర్ల రాజనారాయణ, ఎండీ జమీర్ ఖాన్, గోనె సాయి, సాంబరాతి మనోహర్, గోనె వెంకటస్వామి, స్థానికులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

- 230 గ్రాముల గంజాయి స్వాధీనం



**జమ్మికుంట, ఆగస్టు 16 (సింగిడి):** జమ్మికుంట పట్టణంలో అక్రమంగా గంజాయి విక్రయించేందుకు యత్నించిన ఇద్దరు వ్యక్తులను జమ్మికుంట పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ. 11,400 విలువైన 230 గ్రాముల గంజాయిని, రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన నాగిరెడ్డి హరిప్రసాద్, దుర్గం కార్తిక్ అనే ఇద్దరు యువకులు గంజాయి అలవాటుకు బానిసలయ్యారు. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ నెల 15న మహారాష్ట్రలోని నాగపూర్ వెళ్లి ఒక వ్యక్తి వద్ద 230 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి, రైలులో మందమర్రికి తెచ్చి ఆదివారం ఆ గంజాయిని విక్రయించేందుకు జమ్మికుంటలోని ఎఫ్‌సీఐ గోడౌన్ పరిసర ప్రాంతానికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకోగా, నిందితులు పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గంజాయి, ఫోన్లు లభ్యమయ్యాయి. పట్టణంలో గాని పరిసర ప్రాంతాల్లో గంజాయి రవాణా, విక్రయం కు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు



**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 16 (సింగిడి):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి కథ బోనాల పండుగ జరుపుకుంటామని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణం లోని ఊర ముత్యాలమ్మ, 48వ వార్డు కోట మైసమ్మ 16వ వార్డు బేచిరా గ్ మాదారం శ్రీ ముత్యాలమ్మ ఒకటో వార్డు లోని ముత్యాలమ్మ రెండో వార్డులోని ముత్యాలమ్మ దేవాలయాలను మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న తో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం మొదటి వారంలో జరిగే బోనాల పండుగకు ఎంతో విశిష్టత దాగి ఉందని పూర్వీకుల నుండి బోనాల పండుగ ఆనవాయితీగా తెలంగాణ ప్రజలు జరుపుకుంటారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వహకులు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ జిల్లా యువజన అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ మాజీ జెడ్పిటిసి చింతమల రమేష్ అబ్దుల్ రహీం కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి మన్యం అరుణ మల్లేష్ గుణగంటి హేమ సతీష్ కోడి శిరీష జహీర్ తన్వీర్ మణిరత శ్రీనివాస్ దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డులపై ప్రధానిమోదీ ఫొటో ముద్రించాలి

- కేంద్ర పథకం ద్వారా తెలంగాణలో 2 కోట్ల మందికి ఉచిత బియ్యం అందుతోంది
- డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్‌రావు



**కరీంనగర్, ఆగస్టు 16(సింగిడి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన' కింద తెలంగాణలో సుమారు 2 కోట్ల మంది ప్రజలకు ప్రతి నెలా ఉచితంగా 5 కిలోల బియ్యం అందిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. ఆదివారం రోజున ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 21 కోట్ల రేషన్ కార్డుదారులకు చెందిన సుమారు 90 కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణీ కొనసాగుతోందని, ఈ పథకాన్ని 2031 వరకు పొడిగించినట్లు తెలిపారు. పేదలు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేస్తున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలను ముద్రించి, కేంద్ర పథకం ద్వారా ఉచిత బియ్యం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫొటోను ముద్రించకపోవడం విచారకరమన్నారు. కేంద్ర నిధులతో అమలయ్యే పథకాల్లో రాష్ట్ర ప్రభుత్వాలను గౌరవించే విధంగా కేంద్రం వ్యవహరిస్తున్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ప్రొటోకాల్‌ను పాటించడం లేదని విమర్శించారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను కూడా ముద్రించి, కేంద్ర ప్రభుత్వ పాత్రను ప్రజలకు తెలియజేయాలని సునీల్‌రావు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించి సరిదిద్దుకోవాలని కోరారు.

# కేంద్ర ఇంటలిజెన్స్ విభాగానికి ఎన్నికైన జమ్మికుంట విద్యార్థిని

- దేశంలో అత్యుత్తమ ఐబి పోస్ట్



**జమ్మికుంట, ఆగస్టు 16 (సింగిడి):** దేశంలో ఉన్న మారుమూల గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని అత్యుత్తమమైన కేంద్ర ఇంటెలిజెన్స్ విభాగంలో ఉద్యోగం సాధించి పేరు ప్రతిష్టలు నిలిపింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ కు చెందిన వడ్లకొండ శీను వనజ దంపతుల రెండవ కుమార్తె వడ్లకొండ సింధుజ. ప్రాథమిక విద్యాభ్యాసం జమ్మికుంట లోనే కొనసాగగా ఇంటర్ విద్య హనుమకొండలో చదివింది. అనంతరం అత్యుత్తమమైన కేంద్ర సర్వీసులకు వెళ్లాలని ఉద్దేశంతో హైదరాబాదులోని 21 సెంచరీ ఇంటిగ్రేటెడ్ డిగ్రీ తో పాటు ఐఏఎస్ కోచింగ్ తీసుకుంది. గతంలో ఐఏఎస్ కు ప్రిపేర్ అయినప్పటికీ ఫలితం రాకపోవడంతో మొక్కవోని ధైర్యంతో కేంద్ర ఇంటలిజెన్స్ బ్యూరో పరీక్ష రాసి అందులో ఉత్తీర్ణత సాధించడంతోపాటు ఇంటర్వ్యూలో విజయం సాధించింది. దేశ ప్రధానమంత్రి కి ఉండే ఐదు అంచల భద్రతలో సెక్యూరిటీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంటెలిజెన్స్ బ్యూరో పోస్ట్ కు సింధుజఎంపిక కావడం పట్ల స్థానికంగా ఉన్న పలువురు విద్యావేత్తలు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె తండ్రి శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నతనం నుండి చదువు పై ఆసక్తి ఉండడమే కాకుండా కేంద్ర సర్వీసులు చేయాలని సంకల్పంతో గత మూడు సంవత్సరాలుగా ఐఏఎస్ కోచింగ్ తీసుకుంటూ ఈ పరీక్షకు అర్హత సాధించిందని అయినప్పటికీ తిరిగి మళ్ళీ ఐఏఎస్ రాసేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన వెల్లడించారు.

## 60 లక్షల రూపాయల రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (సింగిడి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 279వ ముతామేస్త్రి నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్--బి రోడ్డు, ముతామేస్త్రి నగర్ ప్రాంతాల్లో 8, 9, 10, 11, 12వ వీధుల్లో రోడ్ల దుస్థితి కారణంగా ప్రజల రాకపోకలకు, చిన్నారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని స్థానికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సిఎంసి నిధుల ద్వారా రూ. 60 లక్షల మంజూరు చేయించి రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ఆదివారం స్థానికులు స్థానిక పార్టీ ముఖ్య నేతల తో కలిసి రోడ్డుపనులకు కొలను హనుమంత రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, డీసీసీ సెక్రటరీ లాయక్, అజయ్, జమీర్ రహీమ్, కలీమ్, గఫార్, ఖాజా రెహ్మాన్ ఖలీల్, ఎం.డి. ఖలీల్ ఉర్ రెహ్మాన్, హనీఫ్, నవీన్ గౌడ్, యాదగిరి, బుచ్చి రెడ్డి, అంజనేయులు, నరసింహాచారి, విశ్వనాథ్, ప్రభాకర్, అజాజ్, శ్రావణ్, విష్ణువర్ధన్ గౌడ్, కృష్ణ గౌడ్, ప్రభు గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతవ సింగిడి
ప్రతి రంగుా ఓ నిజం
Singidi
సోమవారం
17-8-2026

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు
- ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ముఖాల్లో సంతోషం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**కమలాపూర్, ఆగస్టు 16 (సింగిడి):** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించి, వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పేదల సంక్షేమానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లలో లబ్ధిదారులతో మంత్రులు గృహప్రవేశం చేయించారు. అనంతరం ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులకు కల్పించిన వసతులను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మండలంలోని మూడు గ్రామాల్లో సుమారు 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పట్టాలు అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమని, పేదల కష్టాలు, బాధలు తీర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోంద న్నారు. పేదల గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలను చేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని పేర్కొన్నారు. సొంతిల్లు అనేది ప్రతి పేద కుటుంబం ఆత్మగౌరవానికి ప్రతీక అని మంత్రి అన్నారు. గతంలో వివిధ దశల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్లను కూడా పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 వేల అసంపూర్తి ఇళ్లను పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. ఇల్లు ఎవరు నిర్మించారన్నది కాకుండా, అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందాలన్నదే ప్రభుత్వ విధానమ



న్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే మొదటి దశలో 4.5 లక్షల ఇళ్లను, రెండో దశలో 2.5 లక్షల ఇళ్లను, ఇప్పటివరకు హైదరాబాద్ తో కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లను మంజూరు చేసేనట్లు మంత్రి తెలిపారు. అనంతరం మూడో, నాలుగో దశల్లోనూ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించే వరకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ పక్షపాతం చూపడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం, మంత్రుల నియోజక వర్గాలతో పాటు ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు కూడా అర్హత ఆధారంగా ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదోడు ఏ కులం, ఏ మతం, ఏ పార్టీకి చెందినవాడన్నది కాకుండా, అర్హతే ప్రామాణికంగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని దశలవారీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో



జమ చేసే విధానాన్ని అమలు చేస్తోందన్నారు. నిర్మాణం ఏ దశలో ఉందో పరిశీలించి, నిబంధనల ప్రకారం తదుపరి విడత నిధులను విడుదల చేస్తామని తెలిపారు. కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఇళ్ల నిర్మాణంతో పాటు లబ్ధిదారుల కాలనీల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇళ్లతో పాటు అసంపూర్తిగా ఉన్న ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పేదలకు పరిమిత సంఖ్యలో ఇళ్లు అందించిన పరిస్థితికి భిన్నంగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు దశలవారీగా సుమారు 8 లక్షల ఇళ్లను మంజూరు చేసి పేదలకు అందించే దిశగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాబోయే దశల్లోనూ అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇళ్లు. పేదల ముఖాల్లో సంతోషం చూడటమే ప్రభుత్వ లక్ష్యంఅని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. కమలాపూర్ మండలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందుకుంటున్న లబ్ధిదారులందరికీ మంత్రి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రజలు, ప్రజాప్రతినిధులు చేస్తున్న సూచనలు, విజ్ఞప్తులను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా కలిసి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రాంత సమగ్ర అభివృద్ధికి అందరి సహకారంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ ద్వారా కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. కమలాపూర్ మండలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. కమలాపూర్ మండలం, గూడూరు గ్రామంలో 50, మనేపల్లి గ్రామంలో కలిపి మొత్తం 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అర్హులైన పేద కుటుంబాల. లబ్ధిదారులు ఇళ్లను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతులను త్వరితగతిన కల్పించాలని మంత్రులను ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ.. కమలాపూర్ మండలంలో మొత్తం 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోల ద్వారా ధ్రువీకరించి ఎంపిక చేశామని తెలిపారు. తప్పుడు సమాచారం ద్వారా అనర్హులు ఎంపికైనట్లు తేలితే కేటాయింపును రద్దు చేస్తామని స్పష్టం చేశారు. లబ్ధిదారులు వారం రోజుల్లోగా ఇళ్లను స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. ఇళ్లకు తాగునీరు, రహదారులు తదితర మౌలిక వసతులను త్వరితగతిన కల్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీరవిందర్, సర్పంచ్ లు పబ్బు సతీష్, బండి వనజ కళాధర్, కదురు కవిత తిరుపతి,ఎంపీడీఓ బాబు తహసీల్దార్ సురేష్ ,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ ,ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, , లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**భూపాలపల్లి , ఆగస్టు 16 (సింగిడి):** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో 'బషీర్ కరాటే దూ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన 'షావులీన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ' విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్ కరాటే శ్రీనివాస్ తెలిపారు.

**కాటాస్ విభాగం:**
గోల్డ్ మెడల్స్: విధిష దేవి, గీతిక శ్రీ, టి. హరిణి, తానూశ్రీ, లవన్, ఈ. రిషిత్, హర్షిత్.
**సిల్వర్ మెడల్:** నవ్య శ్రీ.
బ్రాంజ్ మెడల్స్: స్నితిక, ప్రజ్వల్, కృతిక.
**స్పారింగ్ విభాగం:**
గోల్డ్ మెడల్స్: విధ్విన్, రిషిత్, విధిషదేవి, టి. హరిణి, మహిత శ్రీ, తనూశ్రీ.
**సిల్వర్ మెడల్స్:** నవ్యశ్రీ, ప్రజ్వల్.
**బ్రాంజ్ మెడల్స్:** గీతిక శ్రీ, స్నేహజ, కృతిక. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి జిల్లా పేరు నిలబెట్టిన విద్యార్థులతో పాటు, వారికి శిక్షణ అందించిన మాస్టర్ శ్రీనివాస్, సీనియర్ అశోక్, కరాటే మాస్టర్ మొండయ్యతో పాటు మాస్టర్లు రవి, ప్రసాద్, బషీర్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

## 12వ వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**భూపాలపల్లి, ఆగస్టు 16 (సింగిడి):** 12వ జాతీయ బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయం ముందు సింగరేణి జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**లేబర్ కోడ్ రద్దు**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు ఎంతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేలా 4 లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాసే ఈ లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**సింగరేణికే బొగ్గు బ్లాకులు**
బొగ్గు బ్లాకులను వేలం వేయడం వల్ల సింగరేణి సంస్థతో పాటు లక్షలాది మంది కార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలోని అన్ని బొగ్గు బ్లాకులను వేలం వేయకుండా నేరుగా సింగరేణికే కేటాయించాలని, అలాగే కోయగూడెం ఓసీ-3 బొగ్గు గనిని కూడా సింగరేణికి అప్పగించాలని కోరారు.

**కార్పొరేట్ అనుకూల విధానాలు**
కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలకు ప్రాధాన్యం ఇస్తూ దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెడుతోందని ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వ రంగ సంస్థలు బలహీనపడటమే కాకుండా ఉపాధి భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం శ్రమ చట్టాలు, ట్రేడ్ యూనియన్ ఉద్యమాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వెంటనే 12వ వేతన ఒప్పందాన్ని అమలు చేసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో ఐఎన్టీయూసీ, ఏఐటీయుసి, హెచ్ఎంఎస్, తో పాటు వివిధ కార్మిక సంఘాల ముఖ్య నాయకులు, సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరుణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ ఆగస్టు 16 (సింగిడి):** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, జలాశయాలు, చెరువులు నిండి, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్‌లో నిర్వహించిన వరుణ యాగంలో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. సోమవారం నాగార్జునసాగర్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి , ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, జలాశయాలు, చెరువులు పూర్తిస్థాయిలో నిండి సాగు మరియు తాగునీటి అవసరాలు తీరాలని, రైతులు పండించిన పంటలకు మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆనందంగా ఉండాలని, ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## తొలగించిన శిలాఫలకం పునరుద్ధరించాలి




**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 16 (సింగిడి):** గత వారంరింగ్ రోడ్డు కోసమని మర్రిగూడ బైపాస్ రోడ్ లో.. బుద్ధవనాన్ని తొలగించే ప్రయత్నం చేయగా స్థానిక బిఆర్ఎస్ దళిత నాయకులు.. ప్రజా సంఘాలు వారు అడ్డుకున్న సంగతి తెలిసిందే.. వారి ఆందోళన ఫలితంగా తొలగించిన బేస్మెంట్ ను యధావిధిగా కాంక్రీట్ తో నిర్మాణం చేశారు కానీ... నాటి మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గారు స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు ప్రారంభించిన,బుద్ధవనం ప్రారంభ శిలాఫలకాన్ని తొలగించారు.. అప్పుడే శిలాఫలకాన్ని కూడా యధావిధిగా పునరుద్ధరిస్తామని చెప్పినప్పటికీ... అలానే వదిలేశారు. తిరిగి ఈరోజు వారు అధికారులను... ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే శిరాఫలకాన్ని పునరుద్ధరించాలని లేకుంటే తిరిగి ఆందోళన చేపడతామని తెలియజేయడంతో అధికారులు దిగివచ్చి వెంటనే శిలాఫలకాన్ని యధావిధిగా ఏర్పాటు చేశారు. దీనితో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో పెరిక కరణ్ జయరాజ్, జమాల్ ఖాద్రి కందుల లక్ష్మయ్య, కొండేటి మహేష్, కొప్పోలు అశోక్ తదితరులు వెంటఉన్నారు.

## తలసేమియా చిన్నారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచింది

- మంత్రి పొంగులేటి
- తలసేమియా బాధిత కుటుంబాలకు భరోసా

**హన్మకొండ, ఆగస్టు 16 (సింగిడి):** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు, వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. తలసేమియా బాధిత చిన్నారులకు రక్తం అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. హనుమకొండలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొంగులేటి గారు. ఈ సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి ప్రస్తావించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్నది చిన్నారులు మాత్రమే కాదని, వారి కుటుంబ సభ్యులు కూడా ఎన్నో ఇబ్బందులుఎదుర్కొంటున్నారని మంత్రి అన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా తలసేమియా బాధితుల కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా ఇప్పటికే సుమారు 235 మంది దరఖాస్తు చేసుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 వేల మందికి పైగా ఈ సహాయం అందే అవకాశం ఉందని మంత్రి వెల్లడించారు. వికలాంగుల కోటాకు సంబంధించి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని తెలిపారు. తలసేమియా చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని మంత్రి మనస్ఫూర్తిగా స్వాగతించారు. గతంలో అనేకసార్లు దరఖాస్తులు చేసినప్పటికీ పరిష్కారం కాని సమస్యలకు ప్రస్తుత ప్రభుత్వం పరిష్కారం చూపుతోందని పేర్కొన్నారు. రక్తం ఎక్కడ పడితే అక్కడ డబ్బులు చెల్లించి కొనుగోలు చేయలేమని మంత్రి అన్నారు. రక్తదానం చేస్తున్న ప్రతి దాతను రాష్ట్ర ప్రభుత్వం తరఫున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. రక్తదాతలు ముందుకు వచ్చి తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ప్రభుత్వం భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అవసరమైన కుటుంబాలకు ఇళ్ల సౌకర్యం కల్పించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు. ప్రభుత్వ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాల ద్వారా ఇళ్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, తలసేమియా బాధిత చిన్నారుల తల్లిదండ్రులు, రక్తదాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో బాధిత కుటుంబాలకు బీర్ల అనిత పరామర్శ

- కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటాం
- బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్

**ఆలేరు, ఆగస్టు 16 (సింగిడి):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో పలు బాధిత కుటుంబాలను బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన ఎండీ చిన్నబాబు గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.




కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా అనారోగ్యంతో మృతి చెందిన కళ్లెం హరిబాబు కుటుంబాన్ని కూడా బీర్ల అనిత పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, కష్టాల్లో ఉన్న ప్రజలకు భరోసా కల్పించడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములుగా ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.

## కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి..

- కార్మికులందరికీ రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి...
- సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు
- సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్

**మోటకొండూరు: ఆగస్టు 16 (సింగిడి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులు, రైతులు,వ్యవసాయ కూలీలు,ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు. కార్మికులందరికీ నెలకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం మోట కొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా సుమారు గంటపాటు రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమానికి సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొల్లూరి ఆంజనేయులు మాట్లాడుతూ, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేయడం దారుణమని, వాటిని వెంటనే పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి,కార్మికుల హక్కులను పరిరక్షించాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం విధానాలను వేగంగా అమలు చేస్తోందని విమర్శించారు. ఎందరో పోరాటయోధుల త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలను విదేశీ, కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టే విధానాలను వ్యతిరేకించాలని ఆయన అన్నారు. నాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు,ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. వీవీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఎంఎన్ఆర్ఈజీపి) వెంటనే అమలు చేయాలని,విద్యుత్ సవరణ బిల్లు, ఆహార భద్రత చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ రూ. 26 వేల కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్, బోగారం వీరస్వామి,బైరపాక సర్వయ్య, కేసగాళ్ల రవి,నల్ల కిష్టయ్య,మారబోయిన అశోక్,గిరిబోయిన పెద్దులు, బొట్ల అరుణ,పానుగంటి లక్ష్మీ,నరసయ్య, బొట్ల మైసయ్య,పల్లె మనమ్మ, మంగళపల్లి చంద్రకళ,గడ్డం అంజయ్య, ఎల్లమ్మ,చంద్రమ్మ, సంజీవ,ఆనందు, నరసింహ,యాదమ్మ,లలిత తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్ లింగాల నర్సవ్వ అకాల మరణం చాలా బాధాకరం

సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి

**తొగుట ఆగస్టు 16 (సింగిడి):** తుక్కాపూర్ గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ లింగాల నర్సవ్వ అకాల మరణం చాలా బాధాకరమని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణారెడ్డి అన్నారు. 2020 ఫిబ్రవరిలో జరిగిన సహకార సంఘం ఎన్నికలలో తుక్కాపూర్ గ్రామం నుండి ఏకగ్రీవంగా లింగాల నరసవ్వ డైరెక్టర్గా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. లింగాల నరసవ్వ అకాల మరణం తీవ్రంగా కలిసి వేసిందని ఆమె గత రాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగిందన్నారు. తుక్కాపూర్ స్వగృహంలో లింగాల నర్సవ్వ పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినట్లు పేర్కొన్నారు. లింగాల నర్సవ్వ కుటుంబానికి పాలకవర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సొసైటీ డైరెక్టర్గా తమ పాలకవర్గంలో అందరితో కలుపుగోలుగా ఉండేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కురుమ యాదగిరి, డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, సీఈఓ గంగారెడ్డి పాల్గొన్నారు.



## 12న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ జిల్లా పర్యటన

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్




**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 16 (సింగిడి):** ఈనెల 12న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుష్రుమ్ నీలాదేవి ,రాంబాబు నాయక్, కొంకతి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్ ,రేణిగుంట్ల ప్రవీణ్ లు ఈనెల 12న ఉదయం 10 గంటలకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుంటారని, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, ఎస్సీ ఎస్టీల పై దాడులు , ఉద్యోగాల లో రోస్టర్ పాయింట్ అమలు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ అమలు, తదిత అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## మరకత లింగ సోమేశ్వర స్వామిని దర్శించుకున్న విప్ బీర్ల అయిలయ్య



**ఆలేరు, ఆగస్టు 16 (సింగిడి):** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి ప్రాంతంలోని చందిప్ప గ్రామంలో ఉన్న ప్రాచీన శైవ క్షేత్రం శ్రీ మరకత లింగ సోమేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో ఆయనకు స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యత, భక్తులకు అందుతున్న సౌకర్యాల గురించి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. పూజల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు, నిర్వాహకులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై కుమారస్వామి యాదవ్‌కు ఘన సన్మానం



**మోటకొండూరు: ఆగస్టు 16 (సింగిడి):** మోటకొండూరు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి.కుమారస్వామి యాదవ్‌ను నాంచారిపేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పీసరి మల్లారెడ్డి,పైళ్ల దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై కుమారస్వామి యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లం త్వరగా ఎండిపోతోందా?

## ఈ చిట్కాలు పాటిస్తే నెల రోజులైనా పచ్చిగా, తాజాగా ఉంటుంది!



ప్రతి ఇంటా వంటింట్లో అల్లం ఖచ్చితంగా ఉంటుంది. కూరల రుచిని పెంచడానికే కాకుండా, జలుబు, దగ్గు వంటి ఆరోగ్య సమస్యలకు ఔషధంగా, ఉదయాన్నే తాగే అల్లం టీ కోసం దీనిని ఎక్కువగా వాడుతుంటాం. అయితే, అల్లాన్ని సరిగ్గా నిల్వ చేయకపోతే అది చాలా త్వరగా ఎండిపోతుంది. లేదా తేమ ఎక్కువైతే బూజు పట్టి కుళ్ళిపోతుంది. దీనివల్ల డబ్బులు వృథా అవ్వడమే కాకుండా వంటల్లో సరైన రుచి కూడా రాదు. అల్లాన్ని 15 నుండి 30 రోజుల పాటు మునుపటిలాగే పచ్చిగా, తాజాగా ఉంచే కొన్ని అద్భుతమైన వంటింటి చిట్కాలు ఇప్పుడు చూద్దాం.

టిష్యూ పేపర్, ఎయిర్ టైట్ కంటైనర్ పద్ధతి: అల్లం పాడవడానికి ప్రధాన కారణం దానిపై ఉండే అదనపు తేమ. మార్కెట్ నుండి తెచ్చిన అల్లాన్ని ముందుగా బాగా తుడిచి, ఆరబెట్టాలి. ఆ తర్వాత దానిని ఒక టిష్యూ పేపర్‌లో చుట్టి, గాలి చొరబడని డబ్బాలో (ఎయిర్‌టైట్ కంటైనర్) పెట్టి ఫ్రిజ్‌లో ఉంచాలి. టిష్యూ పేపర్ అల్లంలో ఉండే అదనపు తేమను పీల్చుకుంటుంది. దీనివల్ల అల్లం దాదాపు 3-4 వారాల పాటు అస్సలు పాడవదు.

జిప్ లాక్ బ్యాగుల వాడకం: అల్లాన్ని నిల్వ చేయడానికి జిప్ లాక్ కవర్లు బాగా ఉపయోగపడతాయి. అల్లాన్ని కవర్‌లో పెట్టిన తర్వాత, అందులో గాలి లేకుండా పూర్తిగా ప్రెస్ చేసి జిప్ లాక్ చేయాలి. దీనిని ఫ్రిజ్ లోని వెజిటబుల్ బాక్స్‌లో ఉంచితే చాలా రోజుల వరకు తాజాగా ఉంటుంది.

పేపర్ బ్యాగ్ లేదా బ్రౌన్ కాగితపు సంచులు: ప్లాస్టిక్ కవర్లలో అల్లాన్ని ఉంచితే తేమ చేరి త్వరగా పాడవుతుంది. అందుకే బ్రౌన్ పేపర్ బ్యాగ్స్ లేదా సాధారణ కాగితపు సంచులలో అల్లాన్ని ఉంచి ఫ్రిజ్‌లో పెట్టడం మంచిది. కాగితం వాతావరణాన్ని పొడిగా ఉంచడానికి సహాయపడుతుంది.

అల్లం వెల్లుల్లి పేస్ట్ లేదా ఫ్రీజర్ పద్ధతి: ఒకవేళ మీరు అల్లాన్ని చాలా నెలల పాటు నిల్వ చేయాలనుకుంటే, దానిని చిన్న ముక్కలుగా కోసి లేదా పేస్ట్‌లా చేసి డీప్ ఫ్రిజ్ లో ఐస్ ట్రేలలో పెట్టి నిల్వ చేయవచ్చు. అవసరమైనప్పుడు ఒక ముక్కను తీసుకుని వాడుకోవచ్చు. అలాగే అల్లం, వెల్లుల్లిని కలిపి పేస్ట్ చేసి, అందులో కొద్దిగా ఉప్పు, నూనె కలిపి నిల్వ చేసుకున్నా ఎక్కువ రోజులు ఉంటుంది. అయితే, అల్లాన్ని నిల్వ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఉన్నాయి. అల్లాన్ని ఫ్రిజ్‌లో పెట్టే ముందు ఎట్టిపరిస్థితుల్లోనూ నీటితో కడగకూడదు. ఒకవేళ కడిగితే, అది పూర్తిగా ఆరిపోయే వరకు ఎండబెట్టిన తర్వాతే నిల్వ చేయాలి. అల్లం కొనేటప్పుడే గట్టిగా, తాజా ముడతలు లేని పొట్టు ఉన్నవాటిని ఎంచుకోవాలి. మెత్తబడిన అల్లాన్ని కొంటే అది త్వరగా కుళ్ళిపోతుంది. కత్తిరించిన అల్లం ముక్కలను మిగిలిన అల్లంతో కలపకుండా విడిగా వాడుకోవాలి.







స్టాక్ మార్కెట్ Stock Market

# వార్ ఎఫెక్ట్ ఆరునెలల గరిష్ఠస్థాయికి ఆహార ధరలు



ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం అంతర్జాతీయ ఆహార మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చమురు ధరల పెరుగుదల, ఇంధన కొరత ప్రపంచ మార్కెట్లను ఒత్తిళ్లకు గురిచేస్తున్నాయి. ఈ ప్రభావంతో అంతర్జాతీయ ఆహార ధరల సూచీ ఆరునెలల గరిష్ఠస్థాయికి చేరింది. దీనిపై ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే ఆహార ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఓ నివేదికను విడుదల చేసింది.

నివేదిక ప్రకారం..

అంతర్జాతీయ ఆహార ధరలు ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో 2.4 శాతం పెరిగి, 128.5 పాయింట్ల గరిష్ఠ స్థాయికి చేరాయి. గతేడాదితో పోలిస్తే 1 శాతం అధికం. నెలవారీ ప్రాతిపదికన వంట నూనెల ధరలు 5.1 శాతం, చక్కెర ధరలు 7.2 శాతం పెరిగాయి. గోధుమల ధరలు కూడా 4.3 శాతం మేర పెరిగాయి. ఎరువులు, మొక్కజొన్న ధరలు భారమయ్యాయి. ఇథనాల్‌కు డిమాండ్ పెరిగింది. యుద్ధం ప్రభావంతో సామన్యులకు ఊరటనిచ్చేలా బియ్యం ధరలు మాత్రం తగ్గుముఖం పట్టడం విశేషం. పశ్చిమాసియా సంక్షోభం వల్ల చమురు ధరలు పెరగడం, రవాణా వ్యవస్థలో అంతరాయం ఏర్పడటమే ఇందుకు ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉత్పత్తిపై ప్రభావం పడుతోందన్నారు. దీని వల్ల అంతర్జాతీయ మార్కెట్లు ద్రవ్యోల్బణం ఒత్తిళ్లకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం ఇలాగే కొనసాగితే సరఫరా గొలుసు దెబ్బతిని, ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు.

## రైతుల సహకార స్ఫూర్తికి చిరునామా..

# తెలంగాణ పాడి పరిశ్రమ



**పల్లె రైతులకు వరప్రదాయనిగా పాడి పరిశ్రమ నిలుస్తుందని,పాడి పరిశ్రమ(డైరీ ఫార్మింగ్) పాడి పశువుల పెంపకం గ్రామీణ సమాజానికి లాభదాయకమైన ఆర్థిక వనరుగా ఉండడంతో పాటు పట్టణ లేదా నగర శివారు గ్రామాలకు కూడా పశుపోషణ వల్ల సంపూర్ణ ఉపాధి కలుగు తుంది. చిన్న కమతాలు గల రైతులు సన్నకారు రైతులకు వారి ఉత్పత్తికి సరి పదా గిట్టుబాటు ధర లభించకపోవడం మార్కెట్లోని హెచ్చుతగ్గులు ఇంకా వాతావరణ ప్రతికూలతల వల్ల వ్యవసాయం నష్ట దాయకంగా మారింది. దీనివల్ల రైతులు వ్యవసాయం నుంచి పశు పోషణకు మళ్లుతున్నారు. సాంకేతిక సహకారాల భృత ప్రభుత్వ విధానాల వల్ల ఈ విధ మైన మార్పు దోహదం చేస్తుంది. తెలం గాణలో దాదాపుగా 29 లక్షల కుటుం బాలు తమ జీవనోపాధి కోసం పశుసంపద రంగంలో అనగా పాడి పరిశ్రమ రంగంలో నిమగ్నమై ఉన్నారు.**

రాష్ట్రంలో పశుసంపద:

2012 నుండి 2019 వరకు మధ్యకాలంలో 22.09 వృద్ధితో 26.7 మిలియన్ నుండి 32.6 మిలియన్లకు పెరిగింది. పశుసంపద పెరుగుదలలో తెలంగాణ పశ్చిమ బెంగాల్ తర్వాత రెండో స్థానంలో ఉంది. అంతేకాకుండా తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2022 ప్రకారం మాంసం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం ఐదవ స్థానంలో, గుడ్ల ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉండగా పాల ఉత్పత్తిలో పదవ స్థానంలో ఉంది.

తెలంగాణలో పాడి పరిశ్రమ:

పాడి పరిశ్రమ వ్యవసాయ రంగానికి అనుబంధంగా కొనసాగుతున్న ఒక ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపం. పాడి పరిశ్రమ ఒక అదనపు రాబడి మాత్రమే కాకుండా వ్యవసాయ రంగానికి ప్రత్యా మ్నాయంగా ఎదుగుతున్న ఒక ముఖ్య గ్రామీణ ఆర్థిక రంగం. పాల ఉత్పత్తి సంపద సృష్టికి ఇంకా మహిళా స్వావలం మనకు దోహదపడుతుంది. రాష్ట్రంలో పాడి రంగంలో ఒక ముఖ్యమైన సవాలు ఏమనగా పాల సేకరణ మరియు మార్కెటింగ్ కోసం చిన్న సన్న కారు రైతులను సమన్వయపరిచి ఒక తాటి మీదికి తీసుకురావడం. 2019 మరియు 2020 సంవత్సరాలలో పశుసంపదలో పాలశాతం 46% మాత్రమే ఉండగా వాటి స్థూల ఉత్పత్తి విలువ 36,862 కోట్లు. జిల్లాల వారీగా చూస్తే ఉత్పత్తి 693 టన్నులతో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో ఉండగా ఖమ్మం నల్గొండ జిల్లాలో తదుపరి స్థానాల్లో కలవు. రైతులను పాడి వ్యవసాయం చేసుకునేలా ప్రోత్సహించేందుకు సహకార డైరీల సభ్యులకు ప్రతినెల నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ద్వారా సేకరించే పాళ్లకు లీటర్కు నాలుగు రూపాయలు ప్రోత్సాహకరంగా అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది హిందూ సంవత్సరానికి 100 కోట్లు ఖర్చు చేయగా దీనిద్వారా 2.93 లక్షల మంది పాలు పోసేవారు లబ్ధి పొందుతున్నారు అంతేకా కుండా 2014 మరియు 2017 నుండి 2020 మరియు 2021 మధ్యకాలంలో ఈ కార్యక్రమం కోసం 343 కోట్లు ఖర్చు చేయబడగా 2016 వ సంవత్సరంలో పాల ఉత్పత్తి 37% వృద్ధి సాధించింది 2014 మరియు 2015లో 42 లక్షల టన్నుల నుండి 2020 మరియు 2021 నాటికి 57.6 లక్షల టన్నులకు దీని వల్ల తలసరి పాలలభ్యత లక్ష్యం కాగా 2015లో 321 గ్రాములు రోజు నుండి 2020లో 400 గ్రాములకు పెరిగింది.



ప్రభుత్వ పాత్ర: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వరుస కార్యక్రమాల ద్వారా అధునిక పునరుత్పత్తి పథకం స్వైర్యుతో జెనెసిస్ నదుపాయాన్ని రూ 4750 లక్షల వ్యయంతో దేశంలో అమలు చేస్తున్న వాటిలో ఒకటిగా భారత ప్రభుత్వం ఆమోదించింది దీనితో పాటు పివి నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ సహాయంతో వెటర్నరీ సైన్స్ కళా శాల కోరుకలు 583 లక్షల రూపాయల ఖర్చుతో అధునాతన ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్ టెక్నాలజీ ల్యాబ్ సౌకర్యాన్ని కల్పించింది. ప్రభుత్వం మారుమూల ప్రాంతాలలో పని చేసే గోపాలమిత్ర వర్కర్లకు ఇచ్చే నెలవారీ భత్యాన్ని ప్రస్తుతం నెలకు ఇస్తున్న 3500 నుండి 8500 కు పెంచింది అంతేకా కుండా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రైవేట్ ఏ వన్ వర్కర్లకు గ్రామీణ ప్రాంతంలో వారు అందించే పశుసంపద సేవలను కూడా గుర్తించింది నాలుగు ప్రాథమిక పాడి పరిశ్రమల సహకార సం ఘాలైన విజయ్ తెలంగాణ డైరీ కరీంనగర్ డైరీ, ముల్కనూర్ మహిళా కోఆపరేటివ్ సహకార సంఘం మిల్క్ ప్రొడ్యూసర్ యూనియన్ కు లీటరుకు నాలుగు రూపాయలు చొప్పున రెండు పాయింటు ఒకటి మూడు లక్షల మందికి ప్రోత్సాహకాలు అందించబడ్డాయి. ఈవిధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని రెండు పాయింటు ఒకటి మూడు లక్షల మంది పాడి రైతులకు మేలు చేసేందుకు గాను 1677 కోట్ల రూపాయలతో పాల ఉత్పత్తిదారుల సహకార సంస్థల ద్వారా మిల్క్ అనిమల్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రాం ని ప్రవేశపెట్టడం జరిగింది ఈ విధంగా తెలంగాణలో పాడి విప్లవానికి నాంది పలికింది అనడంలో సందేహం లేదు.



పందిరి శ్రీనివాసులు. ఎంపి (జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజె (జర్నలిజం), పిజిడిసిజె (జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం 17-8-2026

# అమరుల త్యాగాల ఫలితమే మనకు స్వేచ్ఛ

– జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు నాగండ్ల.



**ఖమ్మం, (సింగిడి ):** ఎందరో త్యాగా లు ఫలితమే మన దేశానికి స్వేచ్ఛ వచ్చిందని, ఈ స్వేచ్ఛ వాయువును అందరూ సద్వినియోపరు చుకొని దేశానికి మరింత సేవ అందించాలని ఖమ్మం కాంగ్రెస్ నగర పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి అన్నారు. శనివారం స్వాతంత్ర 80 వసంతాలు జరుపుకుం టున్న సందర్భంగా, ఖమ్మం నగర పరిధిలోని రోటరీ నగర్ ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్ ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఆయన ఎగరవేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాగండ్ల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ ఖాదర్ బాబు, మాజీ కార్పొరేటర్లు మురళి. నాగుల్ మీరా, నాగేశ్వరరావు, దండా ప్రసాద్, కొత్త రవి, నాగయ్య, యాకుబ్ పాషా, కూచిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల అమలు
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



**గద్వాల బ్యూరో (సింగిడి):**జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధికి అధికారులం దరూ సమిష్టిగా కృషి చేయాలని, అర్హులైన వారం దరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్క రించ ుకొని శనివారం ఐడిఓసి ఆవరణ వద్ద జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ముందుగా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి గాంధీజీ, అంబేద్కర్ చిత్రప టాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న వారందరికీ, ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఏమైనా సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకుంటూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ముందుకెళ్లాలన్నారు. గాంధీజీ, నెహ్రూజీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, తదితర ఎంతో మంది మహనీయుల త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్య, ప్రజాస్వామిక దేశంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. జోగులాంబ గద్వాలను వెనుకబడ్డ జిల్లా అనే పేరును రూపూ మాపేందుకు పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది ఆగస్టు 15 నాటికి జిల్లా అనేక రంగాల్లో రాష్ట్రంలోనే ముందంజలో ఉండేలా పనిచేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కుటుంబ సభ్యులు, క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మంజుల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మెడికల్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి)::** నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, అడిషనల్ డీఎంఈ డా.ఎన్. కృష్ణమోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, క్రమశిక్షణ, బాధ్యత, దేశభక్తి, నైతిక విలువలు, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాములు, వైస్ ప్రిన్సిపాల్ డా.సునీల్, డా. దినేష్, ఎడి. రమాదేవి, మధుసూదన్, కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ల నాగరాజు, సుజాత, గాయత్రి, జ్యోతి, సాయిబాబా, రంజిత్, రవిచంద్ర, యూజీ,పీజీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యత సమగ్రత కోసం పాటుపడాలి..

పలు ప్రాంతాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ (ప్రతినిధి, ఆగస్టు 15 (నినాదం) :** ప్రతి ఒక్కరు దేశ ఐక్యత, సమగ్రత కోసం పాటుపడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు అసోసియేషన్ల కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తొలిసారి పూర్తి వందేమాతరం గీతాన్ని పాడాలని చట్టం తీసుకురావడం మంచి పరిణామం అన్నారు. ఇకపై ఎక్కడైతే జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారో అక్కడ పూర్తి వందేమాతరం గీతాలాపన చేయాలని కోరారు. స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తితో దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఆనాటి అమరుల త్యాగాల వల్లే స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని పేర్కొన్నారు. 2047 వరకు వికసిత్ భారత్ సాధించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. జాతీయ సమైక్యత, దేశ భద్రత, స్వదేశీ ఆత్మవిశ్వాసం దిశగా ముందుకు సాగాలన్నారు. మొదటగా బస్ స్టాండ్ ఆవరణలోని ఆటో స్టాండ్ అసోసియేషన్, అనంతరం లలిత కాంప్లెక్స్ లోని మొబైల్ షాప్స్ అసోసియేషన్, అనంతరం క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే సన్ రైజ్ హాస్పిటల్ లో జాతీయ జెండాను ఎగురవేశారు. బీజేపీ జిల్లా కార్యాలయం, కార్పొరేషన్ కార్యాలయంలో, పరేడ్ మైదానంలో జరిగిన అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య ఫలాలు

– టీయుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపా రావు



**ఖమ్మం, (సింగిడి):** మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఐజేయూ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు మాట్లాడుతూ అనేకమంది వీరులు చేసిన త్యాగ ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందన్నారు. వారి ఆశయాలు మనకు ఆదర్శమని, వారు చూపిన బాటలో అందరూ నడవాలని సూచించారు. ప్రజల పక్షాన జర్నలిస్టులు నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ పని చేస్తుందన్నారు. అనంతరం యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, సీనియర్ నాయకులు మోహిద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఏలూరి వేణు, పిన్ని సత్యనారాయణ, శివాజీ, రమేష్, జి. నాగేశ్వరరావు, జి. రామారావు, నాగేశ్వరరావు, ఇంద్రసేన, సురేష్, ప్రెస్ క్లబ్ నాయకులు క్రాంతి కుమార్, పిచ్చయ్య, నాగ చారి తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం, సామాజిక న్యాయంతోనే సమగ్ర అభివృద్ధి

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి





**నాగర్‌కర్నూల్, (సింగిడి):**తెలంగాణ రాష్ట్రం ఏ ఆశయంతో ఏర్పడిందో ఆ దిశగా స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికన అన్ని వర్గాల ప్రజలకు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకొని శనివారం నాగర్‌కర్నూల్ పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలకు చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేం దుకు కట్టుబడి ఉందని, ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తూ అర్హులందరికీ సంక్షేమ పథకాల ప్రయో జనాలు అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎమ్మెల్యేలు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, డీఎఫ్ఓ రేవంత్ చంద్ర, ఎఫ్‌డీఓ చంద్రప్రకాష్, అదనపు కలెక్ట ర్లు బి. చెన్నయ్య, దేవసహాయం తదితరులు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.
తాడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులను కళారూపంలో ఆవిష్కరిస్తూ ప్రదర్శన ఇచ్చి మొదటి బహుమతి పొందారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు భారత సైనికుల సాహ సాలను ప్రతిబింబించే ప్రదర్శనతో రెండో బహుమతి సాధించారు. నాగర్‌కర్నూల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థి నులు 'సమైక్య భారతం––సమగ్ర భారతం' గేయానికి నృత్య ప్రదర్శన ఇచ్చి మూడో బహుమతి పొందారు. తెలకపల్లి కేకే రెడ్డి ఉన్నత పాఠశాల, కల్వకుర్తి మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు కూడా దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శనలు ఇచ్చి అలరించారు. విద్యార్థులను ముఖ్య అతిథి, ఎంపీ, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు అభినందించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమాలను విజయవం తంగా నిర్వహించిన జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌కుమార్‌ను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్య అతిథి, ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యేలు సందర్శించారు. ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి ప్రశంసాప త్రాలు అందజేశారు. స్వాతంత్ర్య సమరయో ధుడు స్వర్గీయ సినిమా శేఖరయ్య సతీమణి అంబటి లీలావతిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో అర్చన, డీఎస్పీలు, జిల్లా అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ ారావు, గ్రంథాలయ చైర్మన్, ప్రజాప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో సమానత్వం కోసం మరో పోరాటం

ఆర్థిక, సామాజిక వివక్షతలు లేని సమాజం కోసం పోరాడాలి: తమ్మినేని వీరభద్రం



**కొత్తగూడెం, (సింగిడి):** స్వాతంత్ర్యో ద్యమ స్ఫూర్తితో ప్రజలందరికీ స్వేచ్ఛ, సమా నత్వం కల్పించేందుకు మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపుని చ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా కొత్తగూడెంలోని మంచి కంటి భవన్ వద్ద ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ రాజ్యాంగం హామీ ఇచ్చిన ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం ప్రజలందరికీ పూర్తిస్థాయి లో అందలేదన్నారు. పేదరికం, నిరుద్యోగం, విద్యా, వైద్య సమస్యలు కొనసాగుతున్నాయని, రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదా రులు, పట్టణ కార్మికులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. దేశంలో భారీ యువ జనాభా ఉన్నప్పటికీ తగిన ఉపాధి అవకాశాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు, ప్రభుత్వాల మార్పు జరుగుతున్నా సామాన్య ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రావడం లేదన్నారు. దేశం లో ఆర్థిక అసమానతలకు తోడు మతోన్మాదం పెరుగుతోందని విమర్శించారు. ప్రజలు ఆర్థిక సమస్యలపై ఐక్యంగా పోరాడకుండా మతం, కులం, ప్రాంతం, జాతి పేరుతో విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కార్పొరేట్ శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా సోషలిస్టు భావజాలాన్ని, మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక భావాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాజకీయ ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కె. బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్, ఎలమంచిలి వంశీ, భూక్య రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు, తులసిరామ్, సత్య, నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను స్మరించుకోవాలి..


విశ్రాంత ఉద్యోగుల సంఘం నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎన్ శ్రీధర్



**నాగర్ కర్నూల్ (సింగిడి)::** దేశ స్వతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులను స్మరించుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎన్ శ్రీధర్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయం రాధాకృష్ణ భవన్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విశ్రాంత ఉద్యోగుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎన్ శ్రీధర్ గాంధీజీ, అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా. ఆయన మాట్లాడుతూ. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదురించి దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకోవాలని, వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటశెట్టి , మండలశాఖ అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి కార్యదర్శి యుగంధర్ రెడ్డి,నర్సయ్య, వార్డెన్ చెన్నయ్య, వేణుగోపాల్, పోలా శ్రీనివాసులు, యశోద, సంజీవ గౌడ్ తో పాటు పలువురు విశ్రాంత ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రానున్న రోజుల్లో విద్యార్థులు ఉన్నత స్థానాలలో రాణించాలి

ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులకు చెక్కు అందజేసిన సర్పంచ్



**కల్వకుర్తి (సింగిడి)::** కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, అనంతరం గత సంవత్స రం 10వ తరగతి IIIT కి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, వారి ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో కీర్తి పౌల్ట్రీ ఫార్మ్స్ ఆధ్వర్యంలో తలసాని శ్రీనివాస్ రెడ్డి,తలసాని కృష్ణరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి మరియు రాజవర్ధన్ రెడ్డి కలిసి ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన నలుగురు విద్యార్థులను అభినందించి విద్యార్థులకు ఒక్కొక్కరికి 10,000 చొప్పున, 40,000 వేల రూపాయలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం, వారు ఉన్నత విద్యలో మరింత ముందుకు సాగేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి , ఉప సర్పంచ్ నిజాముద్దీన్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట చిరంజీవి, మాజీ మార్కెట్ చైర్మన్ వట్టేపు బాలయ్య, మాజీ వార్డు సభ్యులుగౌస్, సత్యపాల్, యువ నాయకులు శ్రీను ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

### ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కల్వకుర్తి (సింగిడి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని ఉప్పల ఆశ్రమ పాఠశాలలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉప్పల ఆశ్రమ విద్యాల యం చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ,ఉప్పల అఖిల్ పాల్గొనడం జరిగింది. ఉప్పల బాలికల ఆశ్రమ పాఠశాలడ కళాశాల నందు ఎంతో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించటంతో పాటు బాలికల యొక్క ప్రభాతభేరి వారి నృత్యాలు దేశభక్తిని చాటే విధంగా ఉన్నా యని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ ఉప్పల అఖిల్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరమేశ్వరి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనడం జరిగింది.

### నిర్మల హృదయ హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** నగరంలోని సుభాష్ నగర్ లో గల నిర్మల హృదయ హై స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, క్రమశిక్షణ, ఉత్సాహం, వైభవంతో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎన్ సీసీ అధికారి జనరల్ కల్నాల్ ప్రేమ్ జిత్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ డా. సిస్టర్ నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ సరిత సింగారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్, తెలుగు మీడియం ఇంచార్జి రెవరెండ్ సిస్టర్ సుందరిలు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జెండా ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన అద్భుతమైన మార్చ్ ఫాస్ట్ వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వివిధ హౌస్‌లకు చెందిన విద్యార్థులు పూర్తి క్రమశిక్షణతో, సమన్వయంతో, ఉత్సాహంతో, దేశభక్తి భావంతో మార్చ్ ఫాస్ట్ లో పాల్గొన్నారు. ముఖ్య అతిథి కల్నాల్ ప్రేమ్ జిత్ ప్రసంగిస్తూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని పేర్కొంటూ, క్రమశిక్షణ, బాధ్యత, దేశభక్తి, నైతిక విలువలు, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ ప్రతిభను దేశ ప్రగతికి వినియోగించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సహపాఠ్య కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని సమగ్ర వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. మన దేశం మన గర్వం మన బాధ్యత మన భవిష్యత్తు అనే స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి, భారతీయ సంస్కృతి , జాతీయ ఐక్యతను అద్భుతంగా ప్రతిబింబించాయి. విద్యార్థుల దేశభక్తి గీతాలు, నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులు, అతిథులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# అత్యుత్తమ సేవలందించిన పోలీసులకు సేవా పతకాలు అందజేత



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** నిజామాబాద్ పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలు అందించిన పోలీసులకు సేవా పతకాలు అందించారు. 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిజామాబాద్ పోలీస్ శాఖ లో అత్యుత్తమ సేవ అందించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి సీపీ సాయిచైతన్యతో కలిసి పతకాలు అందజేశారు. సిఎస్ బి సిఐ కె. శ్రీధర్ రెడ్డి, ఫింగర్ ప్రింట్ సిఐ కె. రాజేందర్, ఏఆర్ఎస్సై వై. సంజీవ్, హెడ్ కానిస్టేబుల్ బి. చంద్రశేఖర్, ఏ. ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఆర్. చంద్రశేఖర్, ఎ. ఆర్ హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ అబ్దుల్ సలీం, హెడ్ కానిస్టేబుల్ ఏ. సాయిలు, టీ. వీ గంగా మోహన్, కానిస్టేబుళ్ళు ఆర్. కనకయ్య, ఏఆర్ కానిస్టేబుల్ ఎం. మంగోత్య, కానిస్టేబుల్ శివకుమార్ గౌడ్, కానిస్టేబుల్ ఎన్. కృష్ణ, మహిళా పోలీస్ కానిస్టేబుల్ కునాల స్వప్నలకు పోలీసు సేవా పతకాలు అందజేశారు.

### శ్రీనుకు మెరుగైన వైద్యం అందించాలి

10 వేలు సహాయం అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు



**కల్వకుర్తి (సింగిడి):** చారగొండ మండలంలోని జెపల్లి గ్రామ పంచాయతీ నెమల్లి గుట్ట తండాకు చెందిన కెలావత్ శ్రీను గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు హైదరాబాదులోనీ ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్న కెలావత్ శ్రీను ను పరామర్శించారు. వైద్యులను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీను కుటుంబ సభ్యులను కలిసి ధైర్యంగా ఉండాలని, 10,000 రూపాయలు సహాయం అందజేశారు. మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ,భాస్కర్ రావు యువసేన అధ్యక్షుడు ఎండి సిరాజ్, జేపల్లీ ఉప సర్పంచ్ మధు ఎర్రవెల్లి మాజీ సర్పంచ్ సాయికుమార్‌దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ వంకేశ్వరం రమేష్‌బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జేపల్లీ ప్రశాంత్,మహేష్ నరేందర్, రాకేష్, చిరంజీవి పార్టీ నేతలు కుటుంబ సభ్యులు నెమలి గుట్ట తండా నాయకులు .

# జిల్లా కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కొత్తగూడెం, (సింగిడి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమ లత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ 'నేను' అనే భావనను విడిచిపెట్టి 'మనం' అనే భావ–నతో ముందుకు సాగితే సమాజానికి ఎంతో మేలు జరుగు తుందన్నారు. ఐక్యత, సమష్టి భావనతో పనిచేసినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎం. రాజేందర్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కవిత కర్నాటి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. వి. హిమ పూజిత, రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవికుమార్, కూకట్‌పల్లి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తోటరాముడి స్వప్న, ఆదిలాబాద్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రెడ్రెస్సల్ కమిషన్ అధ్య క్షుడు (పూర్తి అదనపు బాధ్యత) సి. హెచ్. వి. నర్సింహారావు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ మురళీధర్, ప్రధాన కార్యదర్శి గడిపల్లి మహేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులు గడదేశి నాగరాజు, బానోత్ దేవదాస్, దొడ్డ ప్రసాద్, సంధ్యా రాణి, ఉమ నకిరేకంటి, సీనియర్ న్యాయవాదులు రేపాక వెంకటరత్నం, పలివెల సాంబశివరావు, ఏపూరి బాబురావు, కటికం పుల్లయ్య, రమేష్‌కుమార్ మక్కడ్, లక్కినేని సత్యనారా యణ, జూనియర్ న్యాయవాదులు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూ టర్ కారం రాజారావు, పోలీస్ ప్రాసిక్యూటింగ్ అధికారులు అజయ్‌కుమార్, అనిల్‌కుమార్, కోర్టు సిబ్బంది, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మట్ట రవీందర్, సిస్టమ్ ఆఫీసర్ నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామపంచాయతీగా.

# మాన్ దొడ్డి గ్రామం ఎన్నిక

జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే చేతులమీదుగా
ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకున్న సర్పంచ్ సుజాత బాబురావు




**గద్వాల బ్యూరో (సింగిడి):** జోగులాంబ గద్వాల జిల్లా ఆగస్టు 15 : శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు గ్రామాలు ఉత్తమ అభివృద్ధి పంచాయతీ లుగా ఎన్నికయ్యా యి. రాజోలి మండలం మాన్ దొడ్డి గ్రామం ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎన్నికైయింది. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్,ఎమ్మెల్యే విజయ్ , సరిత చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని సర్పంచ్ సుజాత బాబురావు , పంచాయతీ కార్యదర్శి. వీరేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా జి. సుజాత బాబురావు మాట్లాడుతూ... మాన్ దొడ్డి గ్రామం జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైనందున సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు.

### అంబేద్కర్ విగ్రహానికి టీఎంఆర్పీఎస్ నేతల నివాళి



**కొత్తగూడెం (సింగిడి)::** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి టీఎంఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధా నాన్ని ముందుకు తీసుకెళ్లి ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని, దళితులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎంఆర్పీఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు మచ్చ పృధ్వీరాజ్ మాదిగ, రాష్ట్ర నాయకులు జీడి శ్రీనివాస్ మాదిగ, యువసేన జిల్లా అధ్యక్షులు బొమ్మెర అశోక్ మాదిగ, టీఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి రెండు కళ్లు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**కరీంనగర్, (సింగిడి)::** అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించి, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధులు, త్యాగమూర్తులు, రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించుకోవాలని మంత్రి అన్నారు. ప్రజా పాలనలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలే లక్ష్యంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. సంక్షేమ పథకాల అమలు: మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో మహిళలు, బాలికలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, ఇప్పటి వరకు 8.03 కోట్ల ప్రయాణాల ద్వారా రూ. 366.31 కోట్ల ప్రయోజనం చేకూరిందన్నారు. రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 1.58 లక్షల మందికి 9.23 లక్షల సిలిండర్లు అందించి రూ. 29.78 కోట్ల సబ్సిడీ చెల్లించామని తెలిపారు. గృహజ్యోతి కింద 1.71 లక్షల విద్యుత్ సేవలకు రూ. 182.30 కోట్ల ప్రయోజనం లభించిందన్నారు. రైతుభరోసా కింద 1.92 లక్షల మంది రైతులకు రూ. 206.82 కోట్లు జమ చేయగా, సన్నరకం ధాన్యం విక్రయించిన 28,659 మంది రైతులకు రూ. 71.17 కోట్ల బోనస్ అందించామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తొలి విడతగా 10,506 ఇళ్లు మంజూరు చేసి, 8,557 ఇళ్ల వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని, రూ. 222 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి 1,500 ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. చేయూత పింఛన్ల ద్వారా జిల్లాలో 1.32 లక్షల మందికి నెలకు రూ. 30.60 కోట్లు అందిస్తున్నామని, అర్హులకు కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. 47,138 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, 97,013 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు



చేశామని, 3.22 లక్షల కుటుంబాలకు నెలకు 6,063 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వైద్యం, విద్యకు ప్రాధాన్యం: రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా జనవరి నుంచి ఇప్పటివరకు 14,932 మందికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించి ఆసుపత్రులకు రూ. 42.75 కోట్లు చెల్లించామని మంత్రి తెలిపారు. చొప్పదండిలో రూ. 37 కోట్లతో 100 పడకల ప్రాంతీయ వైద్యశాల నిర్మాణం పూర్తయిందని, మానకొండూరులో రూ. 17.50 కోట్లతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణంలో ఉందన్నారు. కొత్తపల్లిలో రూ. 15 కోట్లతో ఆయుష్ ఆసుపత్రి, వైద్య కళాశాల ప్రాంగణంలో రూ. 26 కోట్లతో నర్సింగ్ కళాశాల పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. చొప్పదండి, మానకొండూరు నియోజకవర్గాల్లో యువ భారత సమగ్ర గురుకుల పాఠశాలల నిర్మాణం ప్రారంభించామని, 83 పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో బోధన ప్రారంభమైందని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమంలో 5,351 మంది మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది కరీంనగర్ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు.

**వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి:**

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలు, పప్పుదినుసులు, నూనెగింజలు, చిరుధాన్యాలు, కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద 51,517 కుటుంబాలకు 17 లక్షల పని దినాలు కల్పించి రూ. 41.20 కోట్ల వేతనాలు చెల్లించామన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి: కరీంనగర్ నగరంలో రూ. 840 కోట్ల పట్టణ సవాల్ నిధులు, రూ. 50 కోట్ల పట్టణ మౌలిక వసతుల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. రూ. 158 కోట్ల సాధారణ మున్సిపల్ నిధులతో రహదారులు, కాలువలు, తాగునీటి పైపులైన్ల పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. భూభారతి చట్టం అమలులో భాగంగా సమగ్ర భూసర్వే చేపట్టి, తొలి దశలో 70 గ్రామాలను గుర్తించామని, 7 గ్రామాల్లో పునసర్వే జరుగుతోందన్నారు. సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, స్వాతంత్ర్య సమరయోధులు, పాత్రికేయులు, జిల్లా ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ చిత్ర మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మేయర్ కోలగాని శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు మల్లేశం పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**దేశ స్వాతంత్ర్య ఉద్యమం ప్రపంచ దేశాలకు ఆదర్శం.**
**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్‌రెడ్డి**



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్‌లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భరతమాత, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. డా. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమం ప్రపంచంలోని అనేక దేశాలకు ఆదర్శంగా, మార్గదర్శకంగా నిలిచిందన్నారు. దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, ముఖ్యంగా వ్యవసాయం, మౌలిక వసతుల రంగాల్లో పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశ అభివృద్ధికి అనేక ప్రణాళికలు అమలవుతున్నాయని, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు కూడా ప్రతి ఏడాది మెరుగైన ఫలితాలు సాధిస్తూ, విద్యార్థులు ప్రముఖ విద్యాసంస్థల్లో ఉన్నత అవకాశాలు పొందడం ద్వారా సంస్థకు మంచి పేరు తీసుకొస్తున్నారని అన్నారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు, పిరమిడ్స్, జాతీయ నాయకుల వేషధారణలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకంగా సంక్షేమ సేవలు

**అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**కరీంనగర్, (సింగిడి):** ప్రజలకు రేషన్ సరుకులను మరింత పారదర్శకంగా, సులభంగా అందించేందుకు ఆధునిక సాంకేతికతతో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందిస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మంత్రి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమైందన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల రేషన్ కార్డులు ఉండగా, వాటి ద్వారా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల సన్నబియ్యం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఏటీఎం కార్డు పరిమాణంలో ఉండే ఈ స్మార్ట్ కార్డులపై ప్రత్యేక సంకేత గుర్తు ఉండటంతో లబ్ధిదారుల వివరాలను సులభంగా గుర్తించడంతో పాటు నకిలీ కార్డులు, అక్రమ క్లెయిమ్‌లకు అడ్డుకట్ట వేయవచ్చని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆహార భద్రతతో పాటు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 45,290 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. ఇప్పటికే ఉన్న 2,76,908 కార్డులతో కలిపి జిల్లాలో మొత్తం 3,22,198 రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, రేషన్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. అనంతరం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ మహిళలకు మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టర్ కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, అదనపు డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రణవ్ జన్మదినం సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

**శివాలయంలో అన్నదానం నిర్వహించిన పొనగంటి మల్లయ్య**



**జమ్మికుంట, (సింగిడి):** కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజక వర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని శివాల యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు కేశవాపురంలో సుమారు 40 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం రైతుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ, నిస్వార్ధంగా నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న ప్రణవ్ బాబు భవిష్యత్తులో హుజూరాబాద్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తారని రాబోయే కాలానికి కాబోయే ఎమ్మెల్యే ప్రణవ్ బాబు అని పేర్కొన్నారు. అవినీతికి దూరంగా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతర పాటుపడుతున్న ప్రణవ బాబు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి జిల్లా నాయకులు సాయిని రవి 15వ వార్డ్ కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూనగంటి రవీందర్ మహిళా పట్టణ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్ పాతకాల ప్రవీణ్ చెందింది నాగేంద్ర రాచపల్లి గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సహకార అర్బన్ బ్యాంకులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పీఏసీ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి**



**కరీంనగర్, (సింగిడి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీఏసీ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు సభ్యులు, ఖాతాదారులు, శ్రేయోభిలాషులు, కరీంనగర్ నగర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సభ్యులు ముడుపు మోహన్, ముక్క భాస్కర్, ఈ. లక్ష్మణ్‌రాజు, మూల లక్ష్మి, ఏ. విద్యాసాగర్, నాగుల సతీష్, మార్కరాజు, బొమ్మరాతి సాయికృష్ణ, ముఖ్య కార్యనిర్వహణాధికారి నునుగొండ శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న

ప్రజాసేవలో ముందుకు సాగుతూ స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగించాలి



**కరీంనగర్,(సింగిడి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి వెలిచాల ప్రజా కార్యాలయం, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, రైతుబజార్‌లో జరిగిన వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల సేవలను స్మరించుకోవాలని, వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకర్, ఓదేలు, రణవేణి సంపత్, మలోతు మాలతి, కాజా ఖాన్, బోనాల శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్ గౌడ్, రుద్ర రాము, తప్పట్ల రాజు, పల్లె శివకుమార్, భూమయ్య, జగ్గని కనకయ్యతో పాటు అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ ఆకుల నరసన్న పాల్గొన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ చిత్రా మిశ్రా, మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో సొసైటీలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంటలోని సింగిల్ విండో సొసైటీలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పొన్నగంటి సంపత్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పొనగంటి సంపత్ మాట్లా డారు. ఎంతోమంది ప్రాణ త్యాగం చేయడం వలన స్వాతంత్రము సిద్ధించిందన్నారు. రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి తమ సొసైటీ అంకిత భావంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సొసైటీ సీఈవో వొజ్జె రవీందర్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లందకుంట లో....**

అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద సొసైటీ చైర్మన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ఎంతోమంది అమరవీరుల పోరాట ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని వచ్చిన స్వాతంత్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. ఇల్లంతకుంట సొసైటీ ద్వారా ఎంతో మంది రైతులకు సకాలంలో ఎరువులు రుణాలు అందిస్తున్నామని రైతు సంక్షేమమే మా లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి డైరెక్టర్లు స్థానిక ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులుగా జమ్మికుంట మున్సిపల్ సిబ్బంది

**కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న జి. రాజిరెడ్డి, ఏ. భాస్కర్**



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట మున్సి పాలిటీలో ఉత్తమ ఉద్యోగులుగా మేనేజర్ జి. రాజిరెడ్డి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏ. భాస్కర్ ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వీరు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ ఇంటి పన్ను వసూళ్లలో 100 శాతం వసూళ్లు సాధించి, వరుసగా రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ విజయానికి మేనేజర్ జి. రాజిరెడ్డి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏ. భాస్కర్ విశేష కృషి చేశారు. వారి సేవలను గుర్తించి ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందజేయడం పట్ల మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి చైర్‌పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, అధికారులు ఇతరులు జి. రాజిరెడ్డి, ఏ. భాస్కర్‌లను అభినందించారు.

## ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందుకున్న ఎమ్మార్వో సుధాకర్



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట తహసిల్దార్ సుధాకర్ ఉత్తమ ఉద్యోగిగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. 80 గణ తంత్ర దినోత్సవ సందర్భంగా కరీంనగర్ గ్రామంలో నిర్వహిం చిన కార్యక్రమంలో విధి నిర్వహణలో బాధ్యతాయు తంగా సేవలు అందించి తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన కరీంనగర్ కలెక్ట రేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రస్తుతం జమ్మికుంట తహసిల్దార్ గా పనిచేస్తున్న సుధాకర్ కు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది ఎమ్మార్వో సుధాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహసిల్దార్ సుధాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందించిన ఈ సేవా పథకం తనపై మరింత బాధ్యత పెంచిందని తాను నిర్వహిస్తున్న విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేయడమే తన కర్తవ్యం అని పేర్కొన్నారు.

## డీసీసీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం**



**కరీంనగర్, (సింగిడి):** 80వ స్వాతం త్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణుల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ తదితరులు చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దూరదృష్టితో పంచవర్ష ప్రణాళికలకు శ్రీకారం చుట్టి, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా దేశ అభివృద్ధికి బాటలు వేశారని పేర్కొన్నారు. నాటి కాంగ్రెస్ పాలకుల దూరదృష్టి ఫలితంగానే భారత్ అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, నాయకులు ఆకారపు భాస్కర్‌రెడ్డి, ఉప్పుల అంజని ప్రసాద్, ఎండీ తాజ్, వెన్న రాజమల్లయ్య, గడ్డం విలాస్‌రెడ్డి, వెన్నం రజితారెడ్డి, కర్ర రాజశేఖర్, ముస్తాక్ అహ్మద్, జువ్వాడి అమరేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నగరంలోని పలు ప్రాంతాల్లో జాతీయ పతాకావిష్కరణ చేసిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు**



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ నగరవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి పూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకా నికి గౌరవ వందనం సమర్పించి, ప్రజలతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. సునీల్‌రావు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరం కితం కావాలని పిలుపుని చ్చారు. భారతదేశం ప్రపంచంలో బలమైన, అభివృద్ధి చెందిన ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని పేర్కొంటూ, దేశ ప్రగతితో పాటు కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. నగర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పొరేటర్లు, పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. వెంకటేశ్వర టాకీస్ సమీపంలోని నగర టాక్సీ స్టాండ్‌లో వాహన యజమానులు, డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలోనూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భగత్‌నగర్‌లోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంతో పాటు వెల్ఫేర్ అసోసియేషన్, చైతన్య యువజన సంఘం, ఆదర్శ యువజన సంఘం, జైభీమ్ యువజన సంఘం, ఛత్రపతి శివాజీ యువజన సంఘం, జైభూన్ యువజన సంఘం, పెద్దమ్మ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే 43వ డివిజన్ భగత్‌నగర్, గోదాంగడ్డ, 20వ డివిజన్ రేకుర్తి విజయపురి కాలనీ, రామచంద్రపూర్ కాలనీలోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో జాతీయ పతాకాలను ఆవిష్క రించారు. కార్యక్ర మాల్లో కార్పొరేటర్లు, యువజన సంఘాల ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## బ్లూబెల్స్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**దేశభక్తి, క్రమశిక్షణతో దేశాభివృద్ధికి కృషి చేయాలి: ప్రిన్సిపాల్ సునీత మనోహర్‌రెడ్డి**

**కరీంనగర్, (సింగిడి):** హనుమాన్ నగర్‌లోని బ్లూబెల్స్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగా సునీత మనోహర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమని, వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, ఐకమత్యం, నిజాయితీతో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత విద్యతోపాటు మంచి విలువలను అలవర్చుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. వేడుకల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా జన హృదయనేత ప్రణవ్ జన్మదిన వేడుకలు

**ప్రత్యేక పూజలు రక్త దానాలు నిర్వహించిన అభిమానులు**

**జమ్మికుంట, (సింగిడి):** దేశవ్యాప్తంగా శనివారం దేశ ప్రజ లందరూ పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించు కుంటే హుజరా బాద్ నియోజకవర్గంలో పంద్రా గస్టు వేడుకలతో పాటు కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతలు ఆయన అభిమానులు కార్యకర్తలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ హుజ రాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ బాబు పుట్టినరోజు సందర్భంగా హుజరాబాద్ నియోజకవర్గంలో భారీ ఎత్తున వివిధ సేవా కార్యక్రమాలు ప్రత్యేక పూజలు రక్తదాన శిబి రాలు ఏర్పాటు చేశారు. అపర భద్రాద్రి ఇల్లందకుంటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ సీతారా మచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ప్రణవ్ బాబు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో ప్రణవ్ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. కొత్తపల్లిలోని హనుమాన్ టెంపుల్ సమీపంలో ప్రణవ్ జన్మదిన వేడుకలను కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహిం చారు. అనంతరం కేక్ కట్ చేసి గజమా లతో సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రణవ్ బాబు పై ఒక ప్రత్యేక పాటను రాయించి సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ, పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల గుండెచప్పుడు ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ వారికి అండగా ఉంటున్న





ప్రణవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురా బాద్ మునిసిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు చందారాజు శ్రీపతి నరేష్ యాట్ల సునీత అశోక్ ఒగ్గు రమేష్ మాచర్ల రాజు పొన్నగంటి విష్ణు సుజాత అశోక్ పాతకాల మౌనిక అనిల్ భక్తుల లక్ష్మణ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి దుబ్బ మల్లన్న ఆలయ దేవస్థాన చైర్మన్ ముద్దమల్ల రవి మాజీ కౌన్సిలర్లు శ్రీహరి రవీందర్ సదానందం బిక్షపతి మహిళా కాంగ్రెస్ నాయకులు తోట స్వప్న పిడుగు భాగ్యలక్ష్మి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రాజకుమార్ ఎగ్గని శ్రీనివాస్ టెంకురాల కిషోర్ దేశిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

ప్రణవ్ బాబు పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని స్పందన బ్లడ్ బ్యాంకులో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో ఉంటూ నిస్వార్ధంగా సేవ చేస్తున్న ప్రణవ బాబు నిండు నూరేళ్లు సుఖసంతోషా లతో జీవించాలని రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ఎమ్మెల్యేగా గెలుపొందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఉద్యమకారుడు అన్నం ప్రవీణ్ టీపీసీసీ ప్రచార కార్యదర్శి సాయిని రవి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయిజకు చెందిన హారికకు అరుదైన గౌరవం

జిల్లా స్థాయి ఉత్తమ ఫ్యాకల్టీగా ఎంపిక.. కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**గద్వాల ప్రతినిధి (సింగిడి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం గద్వాలలో నిర్వహించిన ప్రత్యేక అవార్డుల ప్రదానోత్సవంలో అయిజకు చెందిన హారిక అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. నర్సింగ్ కళాశాలలో ఫ్యాకల్టీగా విధులు నిర్వహిస్తున్న హారికను ఉత్తమ ఫ్యాకల్టీగా ఎంపిక చేసి ప్రశంసా పత్రంతో సత్కరించారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష చేతుల మీదుగా హారిక ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విద్యారంగంలో ఆమె అందిస్తున్న సేవలు, విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకత్వాన్ని గుర్తించి ఈ ప్రత్యేక గౌరవాన్ని అందజేశారు. హారిక అయిజ చేనేత సహకార సంఘం అధ్యక్షులు డాన్ వీరన్న కుమార్తె కావడం విశేషం. జిల్లా స్థాయిలో ఉత్తమ ఫ్యాకల్టీగా ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల అయిజ చేనేత సహకార సంఘం సభ్యులు, చేనేత కార్మికులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు హారికను అభినందిస్తూ, విద్యారంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి అయిజ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** నగరంలోని టిఎన్జీవో జిల్లా కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ గేయాన్ని పాడుతూ జెండా వందనాన్ని నిర్వహించి ఉద్యోగులకు, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అసువులు బారిన అమర వీరులకు జోహార్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకా లను ప్రజల చెంతకు తీసుకువెళడంలో ఉద్యోగుల పాత్ర అభినందనీయమని కొనియడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఉద్యోగి అంకితభావంతో విధులు నిర్వహిస్తూ రాష్ట్ర అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చుకూరి సతీష్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, కోశాధికారి నిరంజన్ గౌడ్, సలహాదారులు వనమాల సుధాకర్, ఉపాధ్యక్షులు సంజీవయ్య, సునీత, జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, వివిధ శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగినిలు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో అన్వర్ కు ఉత్తమ ప్రశంస అవార్డు.




**చేవెళ్ల (సింగిడి):** ఉత్తమ సేవలు అందించిన తహాశీల్దార్( ఎమ్మార్వో) మహమ్మద్ అన్వర్ కు జిల్లా, మంత్రి శ్రీధర్ బాబు కలెక్టర్, నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు.. 80 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తహాశీల్దార్ మహమ్మద్ అన్వర్ 2025 -26 సంవత్సరానికి ఉత్తమ సేవలు అందించినందుకు, రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ నారాయణరెడ్డి శాసనసభ్యులు కాలె యాదయ్య చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని, అందజేశారు.. ప్రభుత్వ బాధ్యతలను సమర్థవ్రతంగా నిర్వర్తించడం ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్నారు.. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు జిల్లా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

### ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో
## 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కల్వకుర్తి (సింగిడి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని ఉప్పల ఆశ్రమ పాఠశాలలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉప్పల ఆశ్రమ విద్యాలయం చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ,ఉప్పల అఖిల్ పాల్గొనడం జరిగింది. ఉప్పల బాలికల ఆశ్రమ పాఠశాలడ కళాశాల నందు ఎంతో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించటంతో పాటు బాలికల యొక్క ప్రభాతభేరి మరియు వారి యొక్క నృత్యాలు దేశభక్తిని చాటే విధంగా ఉన్నాయని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పల అఖిల్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరమేశ్వరి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెద్దలు పాల్గొనడం జరిగింది.



# స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు మరింత భరోసా..
## పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట.





**నాగర్‌కర్నూల్, (సింగిడి):** ఎద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్‌లో ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌లతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.05 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన కుటుంబాలకు అందిస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల్లో 2,77,457 కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డు రేషన్ సరుకులకే పరిమితం కాకుండా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, వైద్య సేవలు పొందేందుకు కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు.

పేదలకు ఆహార భద్రతతో పాటు విద్య, వైద్యం, గృహ వసతి, ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రైతులను ప్రోత్సహించేందుకు సన్న రకాల వరి సాగుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తూ క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తోందని తెలిపారు. పేదల సొంతింటి కల సాకారం కోసం ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఆకలి విలువ తెలిసిన సీఎం రేవంత్‌రెడ్డి: మల్లు రవి**

ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ ఆకలి విలువ తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. సన్నబియ్యం పంపిణీ ద్వారా పేద కుటుంబాలు గౌరవంగా మూడు పూటలా భోజనం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.

సన్నబియ్యం పంపిణీపై లబ్ధిదారుల అభిప్రాయాలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం 18 గంటలు పనిచేస్తున్నారని, ప్రజలు ఆయనకు అండగా నిలవాలని కోరారు.

**5.99 లక్షల మందికి ఉచిత సన్నబియ్యం: కలెక్టర్**

కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో 552 రేషన్ దుకాణాల ద్వారా 5,99,238 మంది రేషన్ కార్డుదారులకు నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల మూడు నెలల కోటాకు కలిపి 17,144.358 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన 42,647 దరఖాస్తులను పరిశీలించి 40,765 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇప్పటికే ఉన్న కార్డుల్లో 1,07,309 మంది కొత్త కుటుంబ సభ్యులను చేర్చామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు.

**చెంచు కుటుంబాలకు ప్రత్యేక దృష్టి: వంశీకృష్ణ**

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని చెంచు కుటుంబాలకు అంత్యోదయ అన్నయోజన (ఆహార్) కార్డులు మంజూరు చేసి, నెలకు 34 కిలోల బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

చిన్న గ్రామాల్లో ప్రజలు రేషన్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా, సుమారు 150 రేషన్ కార్డులు ఉన్న గ్రామాలకు కూడా రేషన్ దుకాణాలు ఏర్పాటు చేసేలా నిబంధనలు పరిశీలించాలని కోరారు. స్టాక్ పాయింట్లలో బియ్యం ఎక్కువకాలం నిల్వ ఉండకుండా, నాణ్యత దెబ్బతినకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

**11 మందికి కారుణ్య నియామక పత్రాలు**

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముందు 11 మంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ అందజేశారు. పోలీస్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, రెవెన్యూ, పశుసంవర్ధక, జెడ్పీ, ఎస్సీ అభివృద్ధి శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ తదితర పోస్టులకు నియామక పత్రాలు అందించారు.

జిల్లాలోని 20 మండలాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త డిజిటల్ రేషన్ కార్డులను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్లు రమణారావు, రజిత మల్లేష్, అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవసహాయం, ఆర్డీవోలు, తహసీల్దార్లు, రేషన్ డీలర్లు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నాటి స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తి

**సామ్రాజవాదానికి, మనువాదానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు**

**ఖమ్మం, (సింగిడి):** నాటి స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తి, సామ్రాజవాదానికి వ్యతిరేకంగా, మనువాదానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం, అన్ని రంగాల్లో, వనరుల్లో సమానత్వం కోసం, భూమి కోసం, ఉపాధి కోసం, మౌలిక వసతుల కోసం ప్రజలందరూ పోరాటాలకు సిద్ధం కావాలని, 80ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో ఇంకా అసమానతలు ఎందుకు అని జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ లో సిపిఎం పార్టీ జిల్లా కారదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభ లో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు స్వాతంత్ర వేడుకల్లో జాతీయ పతాకాన్ని వేగురావేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .... 1947 ఆగస్టు 15న మన దేశం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందింది. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలతో 1950 జనవరి 26న మన దేశం గణతంత్ర దేశంగా అవతరించింది, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజలు అనేక రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ – ఆకలి లేని సమాజం, భయం లేని జీవితం, వివక్ష లేని దేశం, అవినీతి లేని వ్యవస్థ వంటి లక్ష్యాలు ఇంకా పూర్తిగా సాధించలేకపోయామని అన్నారు.

కానీ, నేడు 80 ఏళ్ల తర్వాత కూడా మన దేశంలో అసమానతలు, అన్యాయం, దోపిడీ, పేదరికం,



వర్గకులలింగ వివక్షలు ఎందుకు కొనసాగుతున్నాయి అన్నారు ?

**స్వాతంత్ర్యం -- ప్రజలకా? లేక పాలక వర్గాలకా?**

స్వాతంత్ర్యం రాజకీయంగా బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కల్పించింది. కానీ ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పూర్తిగా తొలగిపోలేదు. భూమి, సంపద, వనరులు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావడం వల్ల సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయి. సామాన్యులు మారినా వారి సామాజిక--ఆర్థిక పరిస్థితుల్లో ఆశించినంత మార్పు రాలేదని అన్నారు. 1947 నుండి 2022 వరకు ఆరా, బీజేపీ కార్యాలయాల పైన ఏ ఒక్కసారైనా, జాతీయ పతాకాన్ని వేగు రావేయలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర పోరాటంలో ఆరా ఏ ఒక్కరైనా పాల్గొన్నారా, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారిలో ఆరా బీజేపీ వాళ్ళు ఒక్కరైనా ఉన్నారా అని అన్నారు, కానీ ఇప్పుడు స్వాతంత్ర తెచ్చిందే బీజేపీ అని అబద్ధాపు నాటకాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు.. దేశంలో మోడీ పాలనపై ప్రజలలో తిరుగుబాటు మొదలైందని మణిపూర్ ఘటనలు మండి పడుతున్నాయని.. ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ కాక్రోచ్ విద్యార్థుల ఆందోళనలు దేశాన్ని అల్లాకొల్లాలం చేశాయన్నారు. కేంద్ర మంత్రి రాజీనామా,ఒక పక్కరైతుల ఆందోళన అన్ని రాష్ట్ర లకు జరుగుతున్నాయని, 12సంరాల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఇంత వరకు అమలు కాలేదన్నారు. రాబోయే రోజుల్లో మోడీ ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరావు, మాదినేని రమేష్,బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు బుగ్గ వీటి సరళ, జిల్లా కమిటీ సభ్యులు పి. ఝాన్సీ, నందిపాటి మనోహర్, మీరా, తుమ్మ విష్ణు, దొంగల తిరుపతి రావు, . జబ్బార్,పిన్నింటి రమ్య, జిల్లా నాయకులు ప్రకాష్, దేవేంద్ర, అమరావతి, బివికె శ్రీనివాస్ రావు, అఫ్జల్, సునంద, . శ్రీదేవి, మల్లిక, భాగం అజిత, బూబి, పావని,బండారి యాకయ్య . పుల్లారావు, గుమ్మడి బిక్షం, అధికారులు పాల్గొన్నారు.

## సాలురా మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** సాలురా మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అజ్మత్ నవాజ్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో నరసయ్య, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లావణ్య రవి, జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ఎంఈఓ రాజీ మంజూష, సొసైటీ కార్యాలయంలో సొసైటీ వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, రైతు వేదికలో ఏవో శ్వేత జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుయ్యాన్ సురేష్ పటేల్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సొసైటీ ఇన్చార్జ్ కార్యదర్శి కండెల సంజీవ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి









**కల్వకుర్తి (సింగిడి):** కల్వకుర్తి నియోజక వర్గంలోని కల్వకుర్తి, వెల్దండ, మండలల్లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలతో కలిసి జెండా ఆవిష్కరణ చేసిన సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట చెల్మ రెడ్డి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 10 వ తరగతి పరీక్ష లో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి ×××ం లో సీటు పొందిన విద్యార్థులను సన్మానించి వారికి నగదు ప్రోత్సాహం అందజేశారు. అనంతరం గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ కి పూల మాల వేసిన యువజన సంఘం మాజీ అధ్యక్షులు అవ గణేష్, యువజన సంఘం సభ్యులు,అనంతరం బిసి కమ్యూనిటీ హాల్ దగ్గర జాతీయ జెండా ఎగరవేసిన బీసీ సంఘం నాయకులు తలకొండపల్లి మండలం లోని పడకల్ గ్రామంలో సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి గ్రామ ప్రజలకు 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, ఈ సందర్భంగా దేశభక్తి, జాతీయ స్ఫూర్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన జాతీయ జెండాలను ఎగురవేసి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత, మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గద్వాల ప్రతినిధి (సింగిడి):** జోగులాంబ గద్వాల జిల్లావ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలు, గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలపై జాతీయ జెండాలు రెపరెపలాడాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వక్తలు వివరించారు. వారి పోరాటం, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో మసీదులపై జాతీయ జెండాలను ఎగురవేయడం విశేషంగా నిలిచింది. మత సామరస్యానికి, జాతీయ సమైక్యతకు ఈ కార్యక్రమం చక్కటి సందేశాన్ని అందించింది. అయిజ పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు దేశభక్తి నినాదాలతో ర్యాలీలు నిర్వహించారు. “భారత్ మాతాకీ జై”, “వందే మాతరం” అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ పట్టణ వీధుల్లో సందడి చేశారు. మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తదితర మహనీయుల పేర్లను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల




ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థులు, యువతకు వక్తలు పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, సోదరభావాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పాల్గొని అలరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలు స్వచ్ఛందంగా వేడుకల్లో పాల్గొని జాతీయ పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్యంతో పాటు రాజ్యాంగ విలువలను



కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో యువత, విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ జాతీయ జెండా రెపరెపలాడుతూ దేశభక్తి వాతావరణం నెలకొంది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలతో జిల్లా అంతటా పండుగ వాతావరణం కనిపించింది. మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

## కొత్తకొండలో వైభవంగా వీరభద్ర స్వామి మాలధారణ

### మాల ధరించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. ధ్యాన మందిరం ప్రారంభం



**భీమదేవరపల్లి (సింగిడి):** శ్రావణమాసాన్ని పురస్కరిం చుకుని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో శనివారం వీరభద్ర స్వామి మాల నక్షత్ర దీక్ష కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు నేతృత్వంలో స్వాములకు మాలధారణ చేశారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్వయంగా వీరభద్ర స్వామి మాల ధరించి దీక్షను ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన ధ్యాన మందిరాన్ని ప్రారంభించారు. పలువురు భక్తులు సైతం మాలలు ధరించి నక్షత్ర దీక్షలో పాల్గొన్నారు. దీక్ష స్వాముల కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం స్వాములకు భిక్ష, సాయంత్రం అల్పాహారం అందించడంతో పాటు నక్షత్ర దీక్ష సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు, గ్రామ ప్రజలు, పాలకవర్గ సభ్యులు, భక్తులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పి. కిషన్‌రావు పర్యవేక్షించారు.

### ఆకట్టుకున్న చిన్నారుల

## సాంస్కృతిక కార్యక్రమాలు




**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** బోధన్ పట్టణంలోని సాయిబాబా కమాన్ వద్ద గల రెయిన్ బో పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశభక్తిని చాటేలా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు ఎంతో ఆకట్టుకున్నారు. అనంతరం చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ శరత్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బండారిముత్తయ్య, డైరెక్టర్ రమాకాంత్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి.



**అమీన్పూర్, (సింగిడి):** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని.. అమీన్పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ఎగురవేశారు. అనంతరం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలలు, కాలనీలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర దినోత్సవమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్.మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు,యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### రేవల్లి మండల అధికారులకు

## స్వాతంత్ర్య దినోత్సవ పురస్కారాలు

### సేవలకు గుర్తింపుగా ఆలి కీర్తన, బి. నరసింహారెడ్డికి అవార్డులు
### జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మేఘారెడ్డి, చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు



**రేవల్లి, (సింగిడి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగారేవల్లి మండలానికి చెందిన ఇద్దరు అధికారులకు విశిష్ట సేవలకు గుర్తింపుగాపురస్కారాలు లభించాయి. మండల అభివృద్ధి అధికారిణి (ఎంపీడీవో) ఆలి కీర్తనకుమెరిటోరియస్ సర్వీస్ అవార్డు, మండల పంచాయతీ అధికారి బి. నరసింహారెడ్డికిఉత్తమ మండల పంచాయతీ అధికారిగా పురస్కారం అందజేశారు. రేవల్లి మండలంతో పాటువనపర్తి జిల్లాలో ఆలి కీర్తన అందిస్తున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాలఅమలులో చూపుతున్న చొరవను గుర్తిస్తూ మెరిటోరియస్ సర్వీస్ అవార్డుకు ఎంపికచేశారు. అదే విధంగా మండలంలో పంచాయతీ పరిపాలన, గ్రామాల అభివృద్ధి,ప్రభుత్వ కార్యక్రమాల అమలులో బి. నరసింహారెడ్డి అందిస్తున్న సేవలనుగుర్తించి ఉత్తమ మండల పంచాయతీ అధికారిగా పురస్కారం ప్రదానం చేశారు. జిల్లాకలెక్టర్, స్థానిక శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఆలి కీర్తన, బి. నరసింహారెడ్డి అవార్డులను అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగాతమ సేవలకు గుర్తింపుగా పురస్కారాలు లభించడంతో అధికారులు సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రేవల్లి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బందివారిని అభినందించారు.

# జోగులాంబ గద్వాల సమగ్ర అభివృద్ధికి కృషి

### గూడెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం15 టీఎంసీలకు పెంపు.. క్యాబినెట్ ఆమోదం
### అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా సుపరిపాలన
### తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యంతో ముందుకు



**గద్వాల బ్యూరో, (సింగిడి):** అభివృద్ధి, సంక్షేమమే ప్రధానంగా సుపరిపాలన అందిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని న్యూఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గద్వాల పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు తదితరులతో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో పరిశుభ్రత, ఆరోగ్యం, రహదారి భద్రత, సంక్షేమం, పిల్లల భద్రత, నో-డ్రగ్స్ ప్రచారం, రైతు సంక్షేమం, విద్య, ఉపాధి, యువత, క్రీడలు, మహిళా శిశు సంక్షేమం, పర్యావరణంపై కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించామని తెలిపారు.

**ఆరు గ్యారంటీల అమలు**

జిల్లాలో ఇప్పటివరకు 3.21 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకోగా రూ. 123.78 కోట్ల ప్రయోజనం కలిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల వరకు వైద్య పరిమితితో 16,686 మందికి రూ. 47.97 కోట్ల వైద్య సేవలు అందించామని చెప్పారు. రైతు రుణమాఫీ కింద 58,113 మంది రైతులకు రూ. 513.99 కోట్లు మాఫీ చేశామని, రైతుభరోసా కింద 2026-27 వానాకాలంలో 1,72,417 మంది రైతులకు రూ. 263 కోట్లు జమ చేశామని తెలిపారు. యాసంగిలో 75 కొనుగోలు కేంద్రాల ద్వారా 7,091 మంది రైతుల నుంచి 50,725 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ. 121.18 కోట్లు చెల్లించామన్నారు. వ్యవసాయ శాఖ పనితీరులో జిల్లా రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిచిందన్నారు.

**సంక్షేమానికి ప్రాధాన్యం**

జిల్లాలో 1,90,671 రేషన్ కార్డుల పరిధిలో 6,76,293 మందికి మూడు నెలలకు 12,721 మెట్రిక్ టన్నుల ఉచిత సన్నబియ్యం పంపిణీ చేశామని, ఆగస్టు 15 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 6,795 ఇళ్లు మంజూరు కాగా 649 పూర్తయ్యాయని, 388 ఇళ్లలో గృహప్రవేశాలు జరిగాయని చెప్పారు. 5,420 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. రూ. 500కే వంటగ్యాస్ పథకం ద్వారా 95,752 మందికి రూ. 19.37 కోట్ల సబ్సిడీ, గృహజ్యోతి ద్వారా 88,190 కుటుంబాలకు రూ. 57.09 కోట్ల విద్యుత్ సబ్సిడీ అందించామని తెలిపారు. చేయూత పెన్షన్ కింద 66,548 మందికి నెలకు రూ. 16.23 కోట్ల పెన్షన్లు అందుతున్నాయని, కొత్త పెన్షన్ల దరఖాస్తులను ఆగస్టు 31 వరకు స్వీకరిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 7,971 స్వయం సహాయక సంఘాల్లో 85,097 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, 593 సంఘాలకు రూ. 66.03 కోట్ల రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంలో జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందన్నారు.

**భారీ అభివృద్ధి పనులు**

నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని గూడెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.19 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచేందుకు ఆగస్టు 14న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆమోదం లభించిందన్నారు. గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.3 నుంచి 3 టీఎంసీలకు పెంచుతూ రూ. 1,781 కోట్లతో రీ-డిజైన్ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. జిల్లాలో రూ. 376.25 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభించామని, ఎర్రవల్లి వద్ద రూ155 కోట్లు, రాయపురం వద్ద రూ. 48 కోట్లతో కొత్త సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేశామని తెలిపారు. హామ్ రోడ్ల నిర్మాణానికి రూ. 339.39 కోట్లు, గద్వాల మెడికల్ కళాశాల అకాడమిక్ బ్లాక్, వసతిగృహాలకు రూ. 128 కోట్లు, నర్సింగ్ కళాశాలకు రూ. 34.20 కోట్లు, క్రిటికల్ కేర్ యూనిట్‌కు రూ. 23.75 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. గద్వాలలో ఆర్డీవో కార్యాలయం, రెండు నియోజకవర్గాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, కేటీ దొడ్డి, ఉండవెల్లి, రాజోలి మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెప్పారు.



**విద్య, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి**

ఓటర్ల ఎనుమరేషన్ డిజిటలైజేషన్ 87.31 శాతం పూర్తై ఉమ్మడి జిల్లాలో జోగులాంబ గద్వాల మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంతో పాటు 120 మంది విద్యా వాలంటీర్లను నియమించామని తెలిపారు. జిల్లాకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలతో పాటు రెండు నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు మంజూరయ్యాయని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా, రెవెన్యూ డివిజన్ స్థాయిలతో పాటు మండల స్థాయిలోనూ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. 617 మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన రూ. 69 కోట్ల విలువైన చెక్కులను అందించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి స్టాళ్లను అతిథులు పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# రేవల్లి, ఏదులలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### రెపరెపలాడిన మువ్వన్నెల జెండా... ఆకట్టుకున్న విద్యార్థుల ఆటపాటలు, విన్యాసాలు
### జాతీయ నాయకుల వేషధారణలతో అలరించిన చిన్నారులు

**రేవల్లి/ఏదుల (సింగిడి):** రేవల్లి, ఏదుల మండలాల్లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో శుక్రవారం 80వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లోజాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి చాటుకున్నారు. విద్యార్థుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వీధుల గుండా జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహిస్తూ జాతీయ నాయకుల పేర్లతో నినాదాలు చేశారు. పలువురు చిన్నారులు తదితర జాతీయ నాయకుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వాతంత్ర్యసమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఉపాధ్యాయులు,



విద్యార్థులు, ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యత, దేశభక్తి, బాధ్యతలపైప్రసంగించారు. ఈ సందర్భంగా "స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం.. వారి ఆశయాలనునెరవేర్చడమే మన బాధ్యత" అని వక్తలు పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో యువత,విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రాజకీయ నాయకులు,గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటారు.



## తల్పునూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరు ప్రముఖ పూర్వ విద్యార్థులు



**రేవల్లి, (సింగిడి):**రేవల్లి మండలంలోని తల్పునూర్ జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. పాఠశాలప్రధానోపాధ్యాయురాలు అలివేలు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2025 26సంవత్సరానికి గాను ఎస్ఎస్సి ఫలితాలలో మొదటి మూడు ర్యాంకులు సాధించినవిద్యార్థిని, విద్యార్థులకు గ్రామానికి చెందిన రేవల్లి మండల విలేఖరి టి. శేఖర్ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిఎం. భరత్ కుమార్ 5000/-, రెండవ బహుమతి కే. పావని 3000/-, మూడవ బహుమతిచందన 2000/- విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన ప్రముఖ పూర్వ విద్యార్థులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 1). డా. జి. ఇంద్రా రెడ్డి ఉస్మానియా మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థి, యుకెలో పీజీపూర్తి చేసిన వైద్య నిపుణులు, 2). మహేశ్వర్ సింగ్ ఐఐటీ ఢిల్లీ పూర్వవిద్యార్థి, క్వాల్కమ్ సంస్థలో సీనియర్ డైరెక్టర్, 3). లక్ష్మణ్ - ఐఐటీకాన్పూర్ పూర్వ విద్యార్థి, మైక్రోసాఫ్ట్ సంస్థలో సీనియర్ డైరెక్టర్లు 80వ స్వాతంత్ర్య వేడుకలకు హాజరయ్యారు. అతిథులు అంబేద్కర్, మహాత్మా గాంధీచిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అతిథులుమాట్లాడుతూ, మేము చదివిన ఈ ఊరి బడి నుంచే మా ప్రయాణం మొదలైంది. స్వాతంత్ర్యం మనకు కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలి. గ్రామ అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి మా సహకారంఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు, రాజ్యాంగవిలువల పరిరక్షణకు యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జి. డిఆర్డిఓ మాజీ ఐఇఎస్ జి. నవీన్ రెడ్డిప్రభుత్వ పాఠశాల మండల టాపర్లకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. మొదటి బహుమతిఎం. భరత్ 2500/-, రెండవ బహుమతి కే పావని 2000/-, రాష్ట్రస్థాయి కబడ్డీ,ఖో ఖో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన తాజా పూర్వ విద్యార్థిని కే. పావనికి2500/- , నగదు ప్రోత్సాహకం అందజేశారు. అదేవిధంగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభకనబరుస్తున్న విద్యార్థిని, విద్యార్థులు ఏ. లావణ్య 2000/- కె. హర్షవర్షిత్ లకు 2000/- ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ జి. పావని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్డి. ఆలియా,డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ యువజన సంఘం జి. కురుమయ్య , చైతన్య యువజన సంఘంఅధ్యక్షులు టి. భాస్కర్, మాదిగ జాగృతి సంఘం అధ్యక్షులు కల్మూరి కిరణ్,మాజీ సర్పంచ్ జి. నరేందర్ రెడ్డి, ఉత్తమ్ రెడ్డి, మత్స్య పారిశ్రామికసంఘం అధ్యక్షులు టీ. కాశన్న, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### శానాయిపల్లి, కొత్త బండరాయిపాకుల

## ఫీడర్లలో నేడు విద్యుత్ అంతరాయం




**రేవల్లి (సింగిడి)::** మూడు దశల విద్యుత్ సరఫరాను 24 గంటలుఅందించేందుకు చేపడుతున్న పనుల్లో భాగంగా శానాయిపల్లి, కొత్త బండరాయిపాకుల మెగా ఫీడర్ల పరిధిలో నేడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకువిద్యుత్ సరఫరాలో అంతరా యం ఉంటుందని విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈ కె. సురేష్ చారి తెలిపారు. ప్రజలు, రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖసిబ్బందికి సహకరించాలని కోరారు.

### మూడు నెలలు గడిచినా

## అందని పాఠశాల దుస్తులు!

### ఉచిత యూనిఫామ్‌ల కోసం విద్యార్థుల ఎదురుచూపులు



**బిజినపల్లి (సింగిడి):** ప్రభుత్వ పాఠశాలలు ప్రారం భమై మూడు నెలలు దాటుతున్నా విద్యార్థులకు అందాల్సిన ఉచిత పాఠశాల దుస్తులు నేటికీ పంపిణీ కాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందాల్సిన దుస్తులు ఇంతకాలమైనా అందకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేద విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, పాఠశాల దుస్తులు అందిస్తోంది. అయితే దుస్తుల పంపిణీలో తీవ్ర జాప్యం జరగడంతో విద్యార్థులు పాత దుస్తులతోనే పాఠశాలలకు హాజరవుతున్న పరిస్థితి నెలకొంది. మరికొందరు సాధారణ రంగుల దుస్తులతో పాఠశాలలకు రావాల్సి వస్తోందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందాల్సిన దుస్తులు మూడు నెలలు గడిచినా అందకపోవడంపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, పాఠశాల దుస్తుల నిల్వ సంబంధిత కేంద్రాలకు చేరిందని అధికారులు తెలిపారు. వచ్చే సోమవారం నుంచి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు దుస్తులను తరలించి విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

# గురుకుల ఉత్తమ ప్రిన్సిపాల్‌గా సుమతికి అవార్డు

### విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విశిష్ట సేవలకు గుర్తింపు

**బిజినపల్లి (సింగిడి):** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుమతికి విద్యా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా "ఉత్తమ ప్రిన్సిపాల్" అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్, ఎంపీ మల్లు రవి, చిన్నారెడ్డి ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసంతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాఠశాల సమగ్ర అభివృద్ధికి సుమతి చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఆమె సమర్థవంతమైన నాయకత్వం, అంకితభావం, నిరంతర పర్యవేక్షణతో బిజినపల్లి గురుకుల పాఠశాల విద్యా, ఇతర రంగాల్లో ప్రగతి సాధిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల శ్రేయోభిలాషులు సుమతికి



హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకుని, మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

# లట్టుపల్లి విద్యార్థులకు ప్రేమ్ నాయక్ ప్రోత్సాహకం

### ఎస్సెస్సీ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.10 వేల నగదు ప్రోత్సాహకం



**బిజినపల్లి (సింగిడి):**స్వాతంత్ర్య దినోత్సవాన్నీ పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి చెందిన కేతావత్ ప్రేమ్ (రాజు) నాయక్ తన సొంత గ్రామమైన లట్టుపల్లిలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. 2025--26 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు తనవంతు ప్రోత్సాహంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యార్థులు మరింత పట్టుదలతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీలో అత్యధిక మార్కులు సాధించే విద్యార్థులతో పాటు త్రిబుల్ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు రూ. 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని ప్రేమ్ నాయక్ హామీ ఇచ్చారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, ఉపాధ్యాయ బృందం, లట్టుపల్లి గ్రామ సర్పంచ్ శివలీల చంద్రగౌడ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు శ్రీనివాస్‌రెడ్డి, సిద్ధయ్య, తిరుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, చంద్రగౌడ్, పంతుల బాపూజీ, గౌసియా బేగం, రాజేందర్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, గుడ్ల మహేష్, పంతుల జియాజీ తదితరులు పాల్గొన్నారు.

సిన్మా సింగిడి
Cinma Singidi

సోమవారం
17-8-2026



# ఫాంటసీ హారర్ థ్రిల్లర్‌తో భయపెట్టేందుకు వస్తున్న నిత్యామీనన్!

తెలుగు, తమిళం, కన్నడ సినీ పరిశ్రమల్లో తన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న స్టార్ బ్యూటీ నిత్యామీనన్. రీసెంట్‌గా 'తలైవాన్ తలైవి', 'ఇడ్లీ కడై' వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన ఆమె, చిన్న విరామం తర్వాత ఒక సరికొత్త హారర్ డ్రామాతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి ఒక విభిన్నమైన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ సబ్జెక్ట్‌తో ఆమె ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు సమాచారం. 'యామిరుక్కాబయమే' చిత్రంతో వినోదాత్మక హారర్ జోనర్‌లో మంచి విజయాన్ని అందుకున్న దర్శకుడు డీకే ఈ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించనున్నట్లు టాక్. డీకే మార్క్ కామెడీ, సస్పెన్స్ ఎలిమెంట్స్‌కు నిత్యామీనన్ వంటి పవర్‌ఫుల్ నటి తోడవ్వడంతో ఈ చిత్రంపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ అక్టోబర్‌లో ప్రారంభం కానుండగా, వచ్చే ఏడాది సమ్మర్ రేసులో థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. సరికొత్త కథాంశంతో వస్తున్న ఈ థ్రిల్లర్ మూవీతో నిత్యామీనన్ బాక్సాఫీస్ వద్ద మరో హిట్ తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు

## బాధలో ఉన్నప్పుడు గుర్తొచ్చే మొదటి వ్యక్తి ఆయనే: అనుపమ పరమేశ్వరన్

నటి అనుపమ పరమేశ్వరన్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి పలు ఆసక్తికర విషయాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తాను కష్టకాలంలో ఉంటే.. సినీ పరిశ్రమ నుంచి ఇద్దరు హీరోలు ఎంతో అండగా నిలుస్తారని వెల్లడించారు. తాను బాధలో ఉన్నప్పుడు గుర్తుకొచ్చే మొదటి పేరు మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ అని తెలిపారు.

రష్మిక కామెంట్ నా వ్యక్తిత్వాన్ని మార్చదు..: యశ్
"నేను డల్‌గా ఉన్న ప్రతిసారీ దుల్కర్ నుంచి నాకు మెసేజ్ వస్తుంది. నేను బాధలో ఉన్న విషయం ఆయనకు ఎలా తెలుస్తుందో అని ఆశ్చర్యపోతుంటాను. అలా దుల్కర్‌తో కాసేపు మాట్లాడితే నా బాధంతా పోతుంది. ఆయన తర్వాత నేను అంతగా నమ్మే మరో వ్యక్తి టాలీవుడ్ హీరో రామ్" అని ఆమె తెలిపారు. ఇదే ఇంటర్వ్యూలో అనుపమ తన గత ప్రేమ కథ గురించి కూడా మాట్లాడారు. మాజీ ప్రియుడి చేతిలో తాను ఎదుర్కొన్న మానసిక వేధింపుల గురించి వివరించారు. "నార్సిసిస్టిక్ అబ్యూస్ (మానసిక వేధింపుల) అనేది చాలా సైలెంట్‌గా జరుగుతుంది. అలాంటి వాళ్లు ఎప్పుడూ ఇతరులను తమ కంట్రోల్‌లో ఉంచుకోవాలని చూస్తారు" అని అనుపమ పేర్కొన్నారు.

గతంలో దుల్కర్, అనుపమ కలిసి 'జోమోంటే సువిశేషంగల్' అనే మలయాళ చిత్రంలో నటించారు. ఇక దుల్కర్ సల్మాన్ నటించిన తాజా చిత్రం 'ఐయామ్ గేమ్' సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు రానుంది.





## ఇరుముడి'లో కొత్త రవితేజ కనిపించారు: ప్రియా భవానీ శంకర్

"బలమైన భావోద్వేగాలతో నిండిన యాక్షన్ థ్రిల్లర్ 'ఇరుముడి" అంటోంది నటి ప్రియా భవానీ శంకర్ . ఆమె.. రవితేజ జంటగా నటించిన ఈ చిత్రాన్ని శివ నిర్వాణ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఇది ఈ నెల 21న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది ప్రియా భవానీ. "ఈ చిత్ర ట్రైలర్ చూస్తే ఈ కథేంటన్నది ఓ స్పష్టత వచ్చి ఉంటుంది. నేనిందులో కావేరి అనే సాధారణ గృహిణి పాత్రలో కనిపిస్తా. తాగుబోతు భర్త, అల్లరి కూతురు.. ఈ ఇద్దరే తన ప్రపంచం. వాళ్లిద్దర్ని బ్యాలెన్స్ చేసుకుంటూ కుటుంబాన్ని ఎంతో శ్రద్ధగా చూసుకుంటుంది. నేనిప్పటి వరకు ఇలాంటి పాత్ర చేయలేదు. ఇది నాకొక కొత్త అనుభవం. కావేరి లాంటి పాత్రల్ని నిజ జీవితంలో చూస్తుంటాం. ఇది తప్పకుండా అందరికీ కనెక్ట్ అయ్యే పాత్రగా ఉంటుంది". "దర్శకుడు శివ నిర్వాణ రాసే కథలు, పాత్రలు చాలా లోతుగా ఉంటాయి. ఆయన నాకు ఈ కథ వినిపిస్తున్నప్పుడు దీన్ని తను ఊహించిన విధానం, నా పాత్రని తీర్చిదిద్దిన తీరు నాకు బాగా నచ్చాయి. ఇక ఈ సినిమాలోని తండ్రీ కూతుళ్ల ఎమోషన్ యూనివర్సల్‌గా అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రతిఒక్కరికీ ఆ పాత్రలు గుర్తుండిపోతాయి. "నేను కెరీర్ ఆరంభంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని ఒప్పుకున్నా. కానీ, ఇప్పుడు మాత్రం పాత్రలోని లోతు, కథలో దానికున్న ప్రాధాన్యతను బట్టే సినిమాలు ఎంచుకుంటున్నా. ఈ పదేళ్ల సినీ ప్రయాణం.. ఓ వ్యక్తిగా, నటిగా నాలో ఎంతో పరిణతిని తీసుకొచ్చింది. ప్రస్తుతం 'దూత 2' సిరీస్ చేస్తున్నా. ఇది తొలి భాగం కంటే మరింత థ్రిల్లింగ్‌గా ఉండబోతుంది. అలాగే 'డిమాంటి కాలనీ 3' విడుదలకు సిద్ధమవుతోంది".



Printed,published & Owned by P. Sunitha Reddy on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Dussa Shivaprasad, PRGI.NO. TGTEL/26/A4370. Cell 8179799090